# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 14, సెప్టెంబర్ 2025 16 పేజీలు







2లో

## అడవిని వీడి జనజీవనంలోకి
# కిషన్ జీ భార్య

సుజాతక్క లొంగుబాటు.. ప్రస్తుతం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా విధులు.. వివరాలు వెల్లడించిన డీజీపీ జితేందర్



# భద్రకాళి సాక్షిగా భగ్గుమన్న పాత కక్షలు

కొండా వర్సెస్ నాయిని... ధర్మకర్తల సాక్షిగా మళ్ళీ రాజకీయ మంటలు... చల్లారినట్టే చల్లారి మళ్ళీ రాజుకున్న కక్షలు...

2లో

హన్మకొండ బ్యూరో. ప్రభాతవార్త : భద్రకాళి అమ్మవారు సాక్షిగా కాంగ్రెస్‌లో వర్గ పోరు మళ్ళీ తెరమీదికి వచ్చింది. గతంలోఎమ్మెల్సీ కొండా మురళితో భగ్గు మన్న కాంగ్రెస్ వర్గపోరు నేడు మళ్ళీ తెరమీదికి వచ్చింది. కొండా వర్సెస్ నాయిని మధ్య గత కొంత కాలంగా ఆధిపత్య పోరు నడిచింది.ఆ విషయం కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి వచ్చి ఎంక్వయిరీ కమిటీ వేసి ఇరు వర్గాలతో మాట్లాడి సద్దు మనిపించారు. ధర్మకర్తల నియామకంతో వరంగల్ భద్రకాళి దేవస్థానంలో కొండా సురేఖ ఇద్దరినీ ధర్మకర్త లను ఇటీవల నియమిం చడం జరిగింది.తను దేవదాయ శాఖ మంత్రి అని చొరవ తీసుకొని నియమించింది.సురేఖ వర్గం వారిని నియమించిన విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి భగ్గు మన్నాడు.

## ఉద్యోగం ముసుగులో
# మత మార్పిడి

**12 మంది విద్యార్థులను విముక్తులను చేసిన వైనం అడ్డుకున్న విహెచ్‌పి, ఏబివిపి నాయకులు**



2లో

భూపాలపల్లి, ప్రభాతవార్త ఉద్యోగం ముసుగు పేరుతో అమాయకులైన విద్యార్థినులను మత మార్పిడి చేస్తున్న క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బట్టబయలు చేశారు. పలు హాస్టల్‌లో ఉంటున్న అమాయక విద్యార్థినులను ఏరగా చేసుకొని మత మార్పిడి కోసం తరగతులను నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి భూపాలపల్లి పట్టణంలో విశ్వహిందూ పరిషత్, ఏబివిపి చెందిన పలువురు నాయకులు అడ్డుకున్నారు.



## వరంగల్ తూర్పు సమగ్ర అభివృద్దే ధ్యేయం

2లో

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ.. తూర్పు నియోజకవర్గం లో రూ.3 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త : వరంగల్ తూర్పు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.


# ఉద్యోగం ముసుగులో మత మార్పిడి

### 12 మంది విద్యార్థులను విముక్తులను చేసిన వైనం
### అడ్డుకున్న విహెచ్‌పి, ఏబివిపి నాయకులు

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త ఉద్యోగం ముసుగు పేరుతో అమాయకులైన విద్యార్థినులను మత మార్పిడి చేస్తున్న క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బట్టబయలు చేశారు. పలు హాస్టల్‌లో ఉంటున్న అమాయక విద్యార్థినులను ఎరగా చేసుకొని మత మార్పిడి కోసం తరగతులను నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి భూపాలపల్లి పట్టణంలో విశ్వహిందూ పరిషత్, ఏబివిపి చెందిన పలువురు నాయకులు అడ్డుకున్నారు. ఇందులో మత ప్రచారం జరుగుతున్న ఇంటి నుండి వివిధ హాస్టల్స్ నుండి వచ్చిన 12 మంది విద్యార్థినులను విముక్తి చేశారు. ఈ మత మార్పిడికి భూపాలపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి, అతని భార్య కావటం గమనార్హం. ఈ విషయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.

### వివరాల్లోకి వెళితే.........

భూపాలపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, అతని భార్య గత కొంత కాలంగా హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థినులను టార్గెట్‌గా చేసుకొని ఇతర మతంలో మార్పు చేయటం కోసం రాత్రి సమయాల్లో పాఠాలు, ఇతర కార్యక్రమాలను యధేచ్ఛగా సాగిస్తున్నారు. సదరు అధికారి భార్య గతంలో హాస్టల్‌లో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేయటం వలన అట్టి చొరవతో విద్యార్థినులను లోబరచుకొని పట్టణంలోని ఎల్‌బినగర్‌లో ఉంటున్న ఇంటికి రప్పించుకొని ఇతర మతంకు సంబంధించిన బోధనలు చేయటం జరుగుతున్నది. కాగా శుక్రవారం రాత్రి కాటారం మండలం గంగారం క్రాస్ రోడ్‌లో గల బాలికల మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు, పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌కు చెందిన మరో 9 మందిని రప్పించి మత బోధనలు చేస్తున్న క్రమంలో విశ్వహిందూ పరిషత్, ఏబివిపి నాయకులు కంటపడింది. ఎల్‌బి నగర్‌లోని ఆ ఇంటికి వెళ్లగా మత బోధనలు చేస్తున్నట్లు గుర్తించిన నాయకులు 100 కు డయల్ చేసి ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటిపై దాడి చేయగా 12 మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా గంగారం క్రాస్ రోడ్‌లోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైతం ముగ్గురు విద్యార్థుల ఆచూకీ కోసం రాగా ఎల్‌బి నగర్‌లోని ఓ ఇంటిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు విహెచ్‌పి, ఏబివిపి నాయకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేస్తున్నట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.



వార్డెన్‌లు ఏమి చేస్తున్నట్లు.....?

పలు హాస్టల్స్‌కు చెందిన విద్యార్థినులు హాస్టల్ పరిసరాలు వదిలి ఇటువంటి మత మార్పిడి వంటి కార్యక్రమాలకు వస్తుంటే సంబంధిత వార్డెన్‌లు ఏమి చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇందులో వారి ప్రమేయం ఉందా లేక నిర్వాహణ చేస్తున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి అతని భార్య ప్రోద్బలం ఉందా అనే విషయం చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా ఇటువంటి మత మార్పిడి దందాకు అసలు సూత్రదారులు ఏవరు అనేది తేలాల్సి ఉంది. అయితే 12 మంది విద్యార్థినులు హాస్టల్స్ వదిలి వచ్చినప్పటికి శనివారం సాయంత్రం వరకు ఎటువంటి ఫిర్యాదు చేయకపోవటం పట్ల పలు విమర్శలు వస్తున్నాయి.

### చట్టపరంగా చర్యలు తీసుకోవాలి...



ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి మైనర్ బాలికలను స్పెషల్ క్లాసుల అని మాయమాటలు చెప్పి క్రిస్టియన్ మతంకు చెందిన మత బోధనలు చేయటం ఎంత వరకు సమంజసమని అన్నారు. బలవంతంగా విద్యార్థులను హాస్టల్స్ నుండి రప్పించి వారి జీవితాలను నాశనం చేస్తున్న భూపాలపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి, అతని భార్యను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని దొంగల రాజేందర్ హెచ్చరించారు.

దొంగల రాజేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

### భద్రకాళి సాక్షిగా

# భగ్గుమన్న పాతకక్షలు...

### కొండా వర్సెస్ నాయిని...
### ధర్మకర్తల సాక్షిగా మళ్లీ రాజకీయ మంటలు...
### చల్లారినట్టే చల్లారి మళ్లీ రాజుకున్న కక్షలు...

హన్మకొండ బ్యూరో.సెప్టెంబర్ 13.

భద్రకాళి అమ్మవారు సాక్షిగా కాంగ్రెస్‌లో వర్గ పోరు మళ్లీ తెరమీదికి వచ్చింది. గతంలోఎమ్మెల్సీ కొండా మురళీతో భగ్గు మన్న కాంగ్రెస్ వర్గపోరు నేడు మళ్లీ తెరమీదికి వచ్చింది. కొండా వర్సెస్ నాయిని మధ్య గత కొంత కాలంగా ఆధిపత్య పోరు నడిచింది.ఆ విషయం కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి వచ్చి ఎంక్వయిరీ కమిటీ వేసి ఇరు వర్గాలతో మాట్లాడి సద్దు మనిపించారు. ధర్మకర్తల నియామకంతో వరంగల్ భద్రకాళి దేవస్థానంలో కొండా సురేఖ ఇద్దరినీ ధర్మకర్త లను ఇటీవల నియమించడం జరిగింది.తను దేవదాయ శాఖ మంత్రి అని చొరవ తీసుకొని నియమించింది.సురేఖ వర్గం వారిని నియమించిన విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి భగ్గు మన్నాడు. తన నియోజకవర్గం లో భద్రకాళి అమ్మవారి అభివృద్ధి లో భాగస్వామ్య అయి మేము పని చేస్తుంటే ఎవరిని పడితే వారిని నియమించు కుంట పోతే ఇక మేము ఎందుకు అని మీడియా తో తమ బాధను ఎలాగక్కారు. నేను పద్ధతి కల మనిషిని, నాకు కొంచెం ఓపిక ఎక్కువ అని మాట్లాడటం నాయిని వర్గం లో చర్చ కు దారి తీసింది. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టి కి తీసుక పోనున్నారు.సమసి పోయింది అనుకున్న వర్గ పోరు మళ్లీ రాజుకుంది. కొండా సురేఖ కు సంబంధం లేని నియోజకవర్గం లో తల దుర్చడం నాయిని వర్గానికి మింగుడు పడడం లేదు. మంత్రిగా స్వేచ్ఛ లేదా...రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ఒక ధర్మకర్తను నియమించే అర్హత లేదా అని హైదరాబాద్ లో ఆమె మీడియా తో మాట్లాడితు అన్నారు.నాయిని కావాలని తప్పు తీస్తున్నట్టు ఆమె అన్నారు.వరంగల్ భద్రకాళి దేవస్థానంలో ఒక ఇద్దరినీ నియమించడం రాజకీయం చేయడం సరైనది కాదు అన్నారు.చివరకు వరంగల్ పాత జిల్లాలో కొండా వర్గం వర్సెస్ నాయిని వర్గం మళ్లీ కాలు దువ్వుకుంటున్నారు. ఈ తాగాదా ఎక్కడ కి పోతుందో అని రాజకీయ వర్గ నిపుణులు చర్చ లు ప్రారంభించారు.అభివృద్ధిని పక్కన పెట్టి వర్గ పోరు కు కాలు దువ్వడం ప్రజలు ప్రశ్నింతున్నారు..

# అడవిని వీడి జనజీవనంలోకి కిషన్ జీ బార్య

### సుజాతక్క లొంగుబాటు|ప్రస్తుతం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా విధులు.. వివరాలు వెల్లడించిన డీజీపీ జితేందర్



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల పద్మావతి అలియాస్ కల్పన అలియాస్ సుజాతక్క అజ్ఞాతవీడి జనజీవనంలో కలిసి పోయింది.. సుదీర్ఘంగా 47 ఏళ్లపాటు అజ్ఞాతంలో ఉన్న ఆమె శనివారం తెలంగాణ డీజీపీ జితేందర్ ఎదుట లొంగి పోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చెసిన మీడియా సమావేశంలో డిజిపి వివరాలు వెల్లడించారు. సుజాత స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని పెంచికల్పాడు గ్రామం. ఆమె సీపీఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలిగా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రెటేరియట్ సభ్యురాలిగా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలోని దక్షిణ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శిగా, జనతన్ సర్కార్ రెవల్యూషనరీ పీపుల్స్ పీపుల్స్ కమిటీ బాధ్యురాలిగా పలు హోదాల్లో పని చేశారు. పార్టీ బాధ్యతలతో పాటుగా కోయ భాషలో వచ్చే ఫిపేతురిఖి అనే పత్రికకు సంపాదకురా లిగా కూడా పని చేశారు. ఈ పత్రిక ప్రతి సంవత్సరం మూడు సార్లు దక్షిణ సబ్ జోనల్ బ్యూరో ప్రాంతంలో ప్రచురించబడేది. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనే.. పోతుల పద్మావతి ఆరోగ్య పరిస్థితి క్షీణించ డంతో ఆమె 2025 మే నెలలో సీపీఐ (మావోయిస్టు) పార్టీని విడిచిపెట్టి తన నిర్ణయాన్ని పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, సీసీఎం ద్వారా కేంద్ర ప్రభుత్వ సహాయంతో జన జీవన స్రవంతిలో తిరిగికలవాలని నిర్ణయించు కున్నట్లుగా కమిటీకి తెలిపారు. దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి ప్రస్తుతం తన ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఏర్పడటంలో ఆమె ఉద్యమం నుంచి బయటకు వచ్చారు. ఆమె ఇకపై సాధారణ జీవితాన్ని గడపాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పున రావాస పథకాలను సద్వినియో గపరుచుకొని తన ఆరోగ్యాన్ని చూసుకుంటూ, కుటుంబం తో ప్రశాంతంగా గడపాలని నిర్ణయించుకు న్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. పోతుల పద్మావతి అలియాస్ సుజాతక్క జనజీవస్రవంతిలో కలుస్తున్న నేపథ్యంలో ఆమెపై ఉన్న రూ.25లక్షల నగదు ఆమెకే అందించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకానికి అనుగు ణంగా, లొంగిపోయిన కేడర్లకు లభించే అన్ని ఇతర ప్రయోజనాలు కూడా ఆమెకు వర్తింపజేయనున్నారు. పోతుల పద్మావతి జనజీవన స్రవంతిలోకి తిరిగి రావడం మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణ పోలీసు అవలంభిం చిన సమగ్ర వ్యూహంలో ఓ నైతిక విజయమని పేర్కొన్నారు.ఆమె 16 కేసులు ఉన్నట్లు పోలీసు గణాంకాలు తెలుపుతున్నాయి. మావోయిస్టు అగ్రనేత కిషన్ జీ బార్య ఈ సుజాత పశ్చిమ బెంగాల్ 2011 జరిగిన కాల్పుల్లో కిషన్ జీ మృతిచెందాడు..

### సీఐ శ్రీలతపై శాఖపరమైన

# చర్యలు తీసుకోవాలి

### భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం ఏబీవీపీ చేపట్టిన ధర్నాలో యువతిపై దాడి చేసిన సిఐ శ్రీలత పై చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బండి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐ శ్రీలత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఇటువంటి అమానుష ఘటనకు పాల్పడటం హేయమైన చర్య అని అన్నారు. గతంలో కరీంనగర్ రూరల్ తాసిల్దార్ కార్యాలయం లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కడారి శ్రవణ్ కుమార్ ఆత్మహత్య కేసులో నిందితురాలిగా ఉన్న ఇన్స్పెక్టర్ శ్రీలతపై ఇప్పటివరకు శాఖా పరమైన చర్యలు తీసుకోకపోవడమే కాక అరెస్టు చేయకపోవడం పోలీస్ శాఖపై విమర్శలకు దారితీస్తుందన్నారు. చొప్పదండి పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీలత మీద క్రైమ్ నెంబర్ 143/2025 సెక్షన్ 108 బిఎన్ఎస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసులు 63 రోజులు గడిచిన చర్యలు తీసుకోకపోగా కనీసం విధుల నుండి తప్పించ కపోవ డం పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పోగొట్టిందన్నారు. ధర్నా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థుల మీద చేయి చేసుకోవడమే కాకుండా అమానుషంగా ప్రవర్తిస్తూ ఒక మహిళా అని చూడకుండా ఒక విద్యార్థి నినీ మోకాలితో తన్ని నెట్టి వేయడం జరిగిందనీ ఆరోపించారు.వెంటనే ఆమె మీద శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఈ విషయమై సమగ్రమైన విచారణ చేసి విధుల నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### వరంగల్ తూర్పు

# సమగ్ర అభివృద్దే ధ్యేయిం


### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ.. తూర్పు నియోజకవర్గం లో రూ.3 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

వరంగల్ ప్రతినిధి, 13 సెప్టెంబర్ , ప్రభాతవార్త : వరంగల్ తూర్పు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖామంత్రి కొండ సురేఖ అన్నారు.శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ముందుగా వరంగల్ తూర్పులోని జిడబ్ల్యుఎంసీ పరిధిలోని 21వ డివిజన్ ఎల్ బి నగర్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్స్ పనులకు, కాశిబుగ్గ లో రూ.150 లక్షలతో నిర్మించే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ 50 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు, 26వ డివిజన్ గిర్మాజీపేట లో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు, డ్రైన్స్ పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్లు మహ్మద్ ఫుర్ఖాన్, ఓని స్వర్ణలత భాస్కర్, బాల్నే సురేష్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ , బల్దియా ఈఈ సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
రాబోవు స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగరవేయాలని జిల్లా అధ్యక్షుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన సేవాపక్షం



మండలకార్యశాల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈనెల17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు మండల, బూత్‌స్థాయిలో జరగబోయే సేవా కార్యక్రమాల్లో అందరూ పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల సేవాపక్షం ముఖ్యఅతిథి, జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు వల్లాల వెంకటేష్, చౌదరపల్లి సతీష్, కేశపురంరవి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి కదుగాయ రమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులను ఎవరూ అంతమొందించలేరు

### - మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
కమ్యూనిస్టులను కేంద్రం అంతమొందించాలని చూస్తుందని, ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎవరు చంపలేరని సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఉద్ఘాటించారు.



శనివారం తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గబ్బెట గ్రామంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి పాల్గొని గంగసాని గోపాల్ రెడ్డి, గంగసాని సత్యపాల్‌రెడ్డి స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎవరు అంతమొందించలేరని అయన పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సోమయ్య, సోమయ్య, యాకూబ్, మల్లేష్, ప్రశాంత్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, గ్రామ కార్యదర్శి గుండ్ల మురళి, చిట్టాలు ఉప్పలయ్య, జనిగల అంజయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 6257కేసుల పరిష్కారం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ

*జనగామ టౌన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
జాతీయలోక్ అదాలత్ ద్వారా 6257కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్‌పర్సన్, జిల్లాప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తెలిపారు. జనగామ జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా కోర్టులో జాతీయలోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా లోక్‌అదాలత్‌లో ఆరు బెంచ్‌లను వేయడం జరిగిందని, మొదటి బెంచ్ ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, మెంబర్ బి.సంగీత అడ్వకేట్, రెండవ బెంచ్ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ తోపాటు అడ్వకేట్ రెడ్డబోయిన రాజు, మూడవ బెంచ్‌లో ఈ సుచరిత సీనియర్ సివిల్ జడ్జ్ తోపాటు అడ్వకేట్ కే పుష్ప, నాలుగవ బెంచ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి జి.శశి, అడ్వకేట్ ఈ.జోష్ణ, ఐదవ బెంచ్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప తోపాటు అడ్వకేట్ జి.రేఖ, ఆరవ బెంచ్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ డి.వెంకట్రాంనరసయ్య ఉన్నారు. ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ మోటార్ యాక్సిడెంట్ కేసులో కక్షిదారులకు రూ.2.30 లక్షల అవార్డును కక్ష దారుడు కే.మహేష్‌కు అందించగా, మరొక కేసులో ఎంవీరస్వామికి 7.25లక్షల అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. సివిల్, క్రిమినల్, మోటార్ ఆక్సిడెంట్, ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్, ఫ్యామిలీ కేసులు మొదలగు అన్ని రకాల కేసులను పరిష్కరించారు. మొత్తం సివిల్ కేసులు-10 మోటార్ యాక్సిడెంట్ కేసులు-8లకు సంబంధించి రూ.39లక్షల 30వేలు, క్రిమినల్ కేసులు-5778, ప్రీ లిటిగేషన్ కేసులు-461, మొత్తం కేసులు 6257 పరిష్కరించగా, వాటికి సంబంధించిన రూ.94,59,667లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమం అనంతరము సాయంత్రం ఐదు గంటలకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, పరిష్కరించుకున్న కక్షిదారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. లోక్ అదాలత్ నిర్వహణకు ముందుగా ఉదయం బ్యాంకు వారితో బిఎస్ఎన్ఎల్ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ ఈ సుచరిత, డిసిపి బి. రాజమహేంద్ర నాయక్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండ బోయిన హరిప్రసాద్ యాదవ్, కక్షిదారులు పాల్గొన్నారు. వీరి సమక్షంలో కొన్ని బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసులు సెటిల్ చేసి అవార్డు ప్రధానం చేయడం జరిగిందన్నారు. మధ్యాహ్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జాతీయలోక్ అదాలత్‌కి వచ్చిన కక్షి దారులు అందరికీ మధ్యాహ్నం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ బి.దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ మెంబర్స్ కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, బాబురావు, సతీష్, డాక్టర్ రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.









## వృద్ధురాలు అనుమానస్పద మృతి : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

### వృద్ధురాలు మేడలోని బంగారం కోసమేనా..?

*నెల్లికుదురు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఓ వృద్ధురాలు అనుమానస్పదంగా తన ఇంటి చేదబావిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళితే స్థానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ....మండల కేంద్రానికి చెందిన వీరగాని రాధమ్మ (80) గౌడ కులానికి చెందిన వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి మృతురాలు మెడలో ఉన్న బంగారం కోసమా, ఇతర కారణాల గురించి తన తల్లిని చంపి ఇంటిముందు ఉన్న చేదబావిలో పడేసినట్లుగా అనుమానం ఉన్నట్లు మృతురాలు కుమారుడు వీరగాని మల్లేషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మంగపేట మండలంలో గంజాయి కలకలం.

### 1820 గ్రాముల గంజాయి స్వాధీనం.

### ఇద్దరి అరెస్ట్. సీ ఐ శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్ సూరి.

*మంగపేట సెప్టెంబర్13, ప్రభాతవార్త.*
మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో గంజాయిని తీసుకువస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా వారివద్ద గంజాయి ఉన్నట్లు తెలిపారని ఏటునాగారం సిఐ శ్రీనివాస్, మంగపేట ఎస్ఐ టీ వీ ఆర్ సూరి వారి వివరాలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తున్న



సమయంలో సాయంత్రం 6.40 గంటలకు బ్రాహ్మణపల్లి చెక్పోస్ట్ వద్ద ఒక బజాజ్ ఆటో అనుమానాస్పదంగా వస్తుండగా దాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 1.820 గ్రాముల గంజాయినీ మంగపేట పోలీసులు పట్టుకున్నారు దీని విలువ ప్రస్తుత మార్కెట్లో రూపాయలు 90 వేలు పలుకుతుందని ఈ రవాణాకు మణుగూరు కి చెందిన సతీష్ ,సాగర్ ,ఖలీమ్, దుర్గాప్రసాద్, శ్రీనాథ్ ఒక టీం గా ఏర్పడి సీలేరు నుంచి గంజాయిని తీసుకొని వచ్చి చుట్టూపక్క ప్రాంతాలలో అధిక ధరలు అమ్ముతున్నారని రమణక్కపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తి ఇవ్వడానికి వస్తు పట్టు పడ్డారని చెప్పారు ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని , ఎవరిని ఉపేక్షి ంచేది లేదని ఎవరైనా గంజాయి గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తే తగిన పారితోషికం ఇస్తామని చెప్పడం జరిగింది సీజ్ చేసిన వస్తువులు వివరాలు తెలిపారు.1.820 గ్రామాల గంజాయి , బజాజ్ ఆటో , ఒక రెడ్మి ఫోన్ నిందితులని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ ఐ. టీవీ ఆర్ సూరినీ తన సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు. మంగపేట ఎస్హెచ్ఓ టివిఆర్ సూరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షలను వెంటనే ఆపాలి

### - రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండలం లక్ష్మీతండ గ్రామంలో ఉచిత పరీక్షలు నిర్వహించడానికి ఆగ్రామానికి డాక్టర్లు వచ్చి లేబర్‌కార్డు ఉన్నవాళ్లకు పరీక్ష చేస్తామని ఫోన్‌చేసి మూడుబాటిల రక్తం తీసుకొని 50రకాల పరీక్షలు చేస్తామని ఆకార్మికులను రమ్మనగా టిబిఎన్‌ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపు మేరకు గ్రామ కమిటీ అడ్డుకున్నారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ పరీక్షలపేరు మీద ఒక్కో కార్మికుల దగ్గర మూడు బాటిల్ రక్తం తీస్తున్నారని, రక్తం అమ్ముకుంటున్న వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరీక్షలు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో లక్ష్మీతండ జై భీమ్ సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి భానోత్ మహేందర్, కార్యదర్శి బానోతులింగం, కోశాధికారి ధరవత్ మహేందర్, గ్రామ గౌరవ అధ్యక్షులు బానోతు కాలు రామ్‌నాయక్, గౌరవ అధ్యక్షులు బదావత్ మోహన్, గ్రామ కార్మికులకు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## రేషన్ కార్డుల మంజూరు పట్ల మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

**-కాంగ్రెస్ గ్రామ శాఖ**

**అధ్యక్షుడు రాజబాపు గౌడ్**

**కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

కాటారం మండల పరిధిలోని బయ్యారం గ్రామపంచాయితీ పరిధి రేషన్‌షాపుకు తాజాగా ప్రభుత్వం అధిక సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం స్థానిక ప్రజలకు సంతోషాన్ని కలిగించిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాపు గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్డుల మంజూరుతో గ్రామ ప్రజలు రేషన్ బియ్యం, ఇతర అవసరమైన వస్తువులు సులభంగా పొందే అవకాశం కలగనుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ..ఇప్పటివరకు రేషన్ బియ్యం లభించక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కొత్త కార్డులు రావడం వల్ల సమస్య పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు ఈ కార్డులు లభించడం ద్వారా



ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బయ్యారం కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాపు గౌడ్ మాట్లాడుతూ..11 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మంజూరైన రేషన్ కార్డులు తప్ప గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అధిక సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి సహకారంతో గ్రామ ప్రజలకు పెద్ద ఉపశమనం లభించింది అని తెలిపారు. రేషన్ బియ్యం లభ్యం కావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొందని తెలిపారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత

**రేగొండ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



గోరుకొత్తపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై దివ్య తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని నిజాంపల్లి శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా శాంపేట మండలంలోని గంగిరేణి గూడెం నుండి ద్విచక్ర వాహనంపై మాలోతు నరహన్ అనే వ్యక్తి 20 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దివ్య తెలిపారు. గుడుంబాను తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై దివ్య హెచ్చరించారు.

## 15న శ్రీకృష్ణ జనన పారాయణం 16న ఊరేగింపు సేవ...

**-భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలి..**

**-కాళేశ్వరం ఆలయ ఈఓ ఎస్.మహేష్**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన రామాలయంలో ఈ నెల 15న శ్రీ కృష్ణ జనన పారాయణ ఘట్టము సందర్భంగా విశేష పూజ భాగవతం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ జరుగుతుందని అన్నారు. 16 మంగళవారం రోజున ఉదయం 9:30 గంటలకు శ్రీ రామాలయం నుండి ఊరేగింపు సేవ, గోపాల కృష్ణ కాలువలు, ఉట్టి కార్యక్రమం నిర్వహించబడుతుందని దేవస్థానం ఈఓ ఎస్ మహేష్ ప్రకటనలో తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## స్వామివారిని సన్నిధిలో జిల్లా అదనపు కలెక్టర్ పూజలు

**కాళేశ్వరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్ స్వామివారి శేష వస్త్రములతో సత్కరించారు. వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కలసి ఉంటే కలదు సుఖం..

**-రాజీ మార్గమే ఉత్తమ మార్గం...**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



రాజీ మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ..చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీ పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ..క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ కమీషనర్ వినోద, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, బెంచి మెంబర్లు ఎం.డి. లతీఫ్, అబ్దుల్ కలాం, మంగళపల్లి రాజ్ కుమార్, రావుల రమేష్, కనపర్తి కవిత, మొయినుద్దీన్, సంధ్య, నాగవత్ తిరుమల, పోలీసు అధికారులు పి.కుమార్, ఏ.నరేష్ కుమార్, కర్ణాకర్ రావు, వెంకటేశ్వర్లు, బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి తోట జనార్ధన్ పరామర్శ

**కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడి బజార్‌కు చెందిన తాళ్లపెల్లి రవిశంకర్ తీవ్ర జ్వరం, వాంతులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ శనివారం పరామర్శించారు. వారివెంట చిదినేపల్లి, చింతకాని మాజీ సర్పంచ్‌లు పూర వెంకటేశ్వర రావు, మండల లక్ష్మారెడ్డి, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు చెన్నూరి అశోక్, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.



## గుంతలను పూడ్చిన జీపి సిబ్బంది

**కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ కూడలిలో గల మూల మలుపు వద్ద గుంతలు పడడంతో ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడింది. దీంతో స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ గ్రామ పంచాయతీ సిబ్బందితో సిమెంట్, కంకర, ఇసుకతో గుంతలను పూడ్చి వేయించారు. అనేకమార్లు ప్రధాన కూడలిలలో గుంతలు ఏర్పడగా గతంలో పోలీస్ అధికారులు గుంతలను పూడ్చి వేయించారు. నిత్యం వాహనాల రద్దీ ఉన్న ప్రాంతంలో అధికారులు స్పందించి గుంతలు మరోమారు ఏర్పడకుండ శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు. మరమ్మతులు చేపట్టిన కార్యక్రమంలో బిల్ కలెక్టర్ దోమల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానిపల్లి గ్రామం యందు తేనెటీగల పెంపకం పై శిక్షణ తీసుకున్న వారికి ఇల్లందు క్లబ్ లో తేనెటీగల బాక్సుల పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మరియు సింగరేణి సంస్థ చైర్మన్ !! ఎండీ బలరాం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కోసం రూ. 74,86,500/లను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధుల నుండి కేటాయించగా, మూడు ఏరియాలను ఎంపిక చేశారు. అందులో భాగంగా భూపాలపల్లి చీటికి ఓసిపి 2 ప్రాజెక్ట్ ఎంపికై, రూ. ..24,95,500/..లు కేటాయించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవోఆధ్వర్యంలో నిర్వహించబడుతూ, సుమారు 100 మంది మహిళలకు ఒక వారం పాటు తేనెటీగల పెంపకం మరియు శిక్షణ అందించబడుతుంది. అదనంగా సింగరేణి సంస్థ స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ ద్వారా చదువుకున్న వారికి 36 రకాల ఉచిత కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని సీఎం డి తెలిపారు. డైరెక్టర్ ఆపరేషన్ ఎల్ వి సూర్య నారాయణ, ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , ఎన్విరాన్మెంట్ జీఎం, సైదులు, ఎస్ ఓ టు జి ఎం, కవీంద్ర, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ గి. పోషమల్లు , ఏరియా పర్సనల్ మేనేజర్ కాపూరి మారుతి , గుర్తింపు సంఘం తిగిగిది. జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ రాజేందర్, ఇతర అధికారులు,గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.


# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీనీ విజయవంతం చేయండి

## లంబాడీల ఆత్మగౌరవం కించపరిచే విధంగా మాట్లాడితే సహించం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్

**కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం నిర్వహిస్తున్న లంబాడీల ఆత్మ గౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని ఖ మ్మం జిల్లాలోని లంబాడి ప్రజా సంఘాలు ప్రజాప్రతి నిధులు సంఘ నాయకులు రావాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్ శనివారం పిలుపునిచ్చారు. లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధం గా అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. లంబాడీలు రాజ్యాంగబద్ధం గా





షెడ్యూల్ ట్రైబల్ గా ఎస్టీలుగా గుర్తించ బడ్డారని అన్నదమ్ముల ఉన్న గిరిజన తెగ ల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో జీవో నెంబ ర్ 5 వ షెడ్యూల్డ్ 1/70 , పీసా చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమక మైన భద్రాచలం ప్రజా ప్రతినిధి రాజ్యాం గానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మానీ లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుంచి లం బాడి సంఘాల నాయకులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వి ద్యావేత్తలు ,ప్రభుత్వ ఉద్యోగస్తులు, కార్మికు లు, కర్షకులు, విద్యార్థులు, కామేపల్లి, సింగ రేణి, టేకులపల్లి మండలాల నుంచి లంబాడి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనీ లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు.

# 17న ఖమ్మంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభ

**కొణిజర్ల సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభ ఈ నెల17న ఖమ్మం కేంద్రంలో నిర్వహించ తలపెట్టినారని. ఇట్టి సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎంఏబీ హాజరవుతున్నారని. ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు కోరినారు. శనివారం కొణిజర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పార్టీ జిల్లా డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, వీరభద్రం, హాజరై మాట్లాడుతూనాడు నిజాం సర్కార్ ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి పంచాలని, విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపి దొరల గడీల నుంచి వెళ్ళగొట్టి పది లక్షల ఎకరాల భూమి పంచి ఎట్టి నుంచి విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టులదని, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు తెలిపారు, ప్రజా పోరాటాల చరిత్రను బిజెపి వక్రీకరించి మతాల మధ్య హిందూ ముస్లిం అని చిత్రీకరించడం దుర్మార్గమైన



చర్యని ఆయన విమర్శించారు, ఆనాటి ఉద్యమ చరిత్రలో కమ్యూనిస్టులు నాలుగువేల మంది బలిదానం అయ్యారని గుర్తు చేశారు, సాయుధ పోరాటంలో ఖమ్మం జిల్లా కిలక పాత్ర పోషించిందని తెలిపారు, చరిత్రను గుర్తు చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ వేలాది మందితో జరుగుతుందని, సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు, పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రభుత్వాలు వాటి పరిష్కారం కోసం కృషి చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు, రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు రోడ్ల దెబ్బతిని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని రోడ్ల సమస్యపై ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలను సిపిఎం ఆధ్వర్యంలో చేపడతామని ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, డివిజన్ కమిటీ సభ్యులు తాతా పద్మ, బోయినపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు చింతపల్లి ప్రసాద్, లింగాల దానయ్య, చింత నిప్పు నరసింహారావు, బానోతు హరిచంద్, తాళ్లపల్లి విజయ, వీరభద్రం, షేక్ అప్జల్, దారాగాని రాములు, బుర్రి గోపయ్య, రామారావు, నాగేశ్వరరావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు,

# బీసీ ఉద్యమకారుడు ఆర్.కృష్ణయ్య ను కలిసిన జాలే శ్రీను యాదవ్

**కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

బీసీ ఉద్యమకారుడు ఆర్.కృష్ణయ్య ను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ శనివారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 5 దశాబ్దాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజా నాయకుడు, సంక్షేమ హాస్టళ్లకు ఆద్యుడు, విద్యార్థుల స్కాలర్షిప్, రియంబర్స్మెంట్



కు కృషి చేసిన మహనీయుడు కృష్ణయ్య అన్నారు. అనునిత్యం బీసీల అభివృద్ధికి, నిరుద్యో గ, విద్యార్థుల సమస్యల మీదా పోరాడే ఉద్యమ సూర్యుడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని విద్యానగర్ లో బీసీ భవన్ వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేపించటం జరిగింది.

# పేదల సంక్షేమమే ధ్యేయం

## - డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం



కోసం చేస్తున్న కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.



శనివారం స్థానిక రైతు వేదికలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేస్తూ ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం బలహీన వర్గాలను పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లబ్దిదారులకు రేషన్‌కార్డుల పంపిణీ, గ్రామాల్లో 90 శాతంకు పైగా మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా 24 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.సురేష్‌బాబు, గిర్దావర్ ఎం. భాస్కర్, భాగం నీరజా చౌదరి, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, రాయల రాము, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణారావు, గుర్రం శ్రీనివాసరావు, గోవిందు శ్రీను, తాళ్ళ జోసెఫ్ పాల్గొన్నారు.

# న్యూస్ రిపోర్టర్ పై కేసు నమోదు

**.కొణిజర్ల ౼ ప్రభాత వార్త:**

మండల పరిధిలోఈనెల 11వ తేదీన యూరియా బస్తాల కోసం కొణిజర్లలోని పీఏసీఎస్ కేంద్రానికి వచ్చి క్యూలో నిలబడి ఉన్న రైతులతో టీ న్యూస్ ఛానల్ కు చెందిన రిపోర్టర్ సాంబశివరావు, అతని వీడియోగ్రాఫర్, మరో అసిస్టెంట్ ముగ్గురూ కలిసి ముఖాముఖి మాట్లాడుతూ...ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తున్న యూరియా అందరికీ సరిపడా ఉన్నా కూడా, సక్రమంగా చేయడం లేదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇస్తున్నదని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి ఇవ్వడం లేదని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తామని వాయిస్ ఇవ్వండని..తనతో పాటు అక్కడ వున్న రైతులకు చెబుతూ.. రెచ్చగొట్టారని కొణిజర్ల గ్రామానికి చెందిన రైతు గంధం నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో క్రైం నెం. 259/2025 బీఎన్ఎస్ చట్టంలోని 151, 196, 353(2), రెడ్ విత్ 3(5), రెడ్ విత్ 62 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, విచారణ అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై సూరజ్ తెలిపారు.

# ఇసుకను సీజ్ చేసిన అధికారులు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 13**



జగ్గారం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను తహశీల్దార్ మణిధర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. అట్టి ఇసుకను పంచాయతీ వారికి అప్పగించారు. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లీలావతి, జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు, విఆర్ఎ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆభరణాలు చోరీ

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 13**

స్థానిక హెవీ వాటర్ ప్లాంట్ లో టెక్నీషియన్ గా పనిచేస్తున్న భూక్యా రమేష్ గౌతమీ నగర్ హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ లో నివసిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం సమయంలో వారు ఎవరు ఇంట్లో లేకపోవడంతో గుర్తు తెలియని దొంగలు ఇంటి మెయిన్ డోర్ గొల్లం పగలగొట్టి బీరువాలోని సుమారు పది తులాల బంగారునగలు దొంగిలించినాడు. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వ గా క్లూస్ టీం తో వేలిముద్రలు సేకరించారు. ఈ సందర్భంగా ఎక్కువ మొత్తంలో నగదు బంగారు ఆభరణాలు ఇంట్లో ఉంచుకోవద్దని బ్యాంకు బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవాలని అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోసుకోవాలని పోలీస్ అధికారులు మండల ప్రజలను కోరారు.



# ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటు

**తల్లాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

నిజాయితీ, నిబద్ధతతో పనిచేసిన గొప్ప మేధావి సీతారాం ఏచూరి అని సత్తుపల్లి డివిజన్ శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో సీతారాం ఏచూరి వర్ధంతి సమావేశం మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడిగా వామపక్ష పార్టీల బలోపేతం కోసం జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సీతారాం ఏచూరి మరణం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాగులో ఇద్దరు మహిళల గల్లంతు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చెన్నాపురం సమీపంలోని గోపన్నగూడెం!! కావిడగ్గుం మద్య గలపెదవాగు ప్రాజెక్టు వరద కాలువలో శనివారం సాయంత్రం ఇద్దరు మహిళలుగల్లంతయ్యారు. ఆంధ్రాలోని పూచికపాడు గ్రామానికి చెందిన పి చెన్నమ్మ, పివరలక్ష్మి ్మలు పత్తి చేనులో పని ముగించుకొని వెళ్తుండగా వాగు దాటే ప్రయత్నంచేశారు. ఈ క్రమంలో ఇరువురు వరద ఉధృతికి కొట్టుకుపోయినట్లు తోటి కూలీలుతెలిపారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

# సిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు సన్మానించిన మంత్రి సీతక్క

ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని చిందు, బేడ బుడగ జంగం, మెత్తులయోర్, గోసంగి మాస్టిన్, దక్కలి ఉపకులాలను ఏకం చేసి కృతజ్ఞత సన్మాన సభను విజయవంతం చేయటంలో కీలక పాత్ర వహించిన గడ్డం వెంకటేశ్వర్లను సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. నన్ను అనేకసార్లు ప్రత్యక్షంగా పరోక్షంగా కలిసి సభకు రావాల్సిందిగా ఎంతో వినయపూర్వకంగా విన్నవించడం జరిగింది . మా ఉపకులాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉద్యోగ సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని అనేక సందర్భాల్లో నాకు చెప్పారని సీతక్క అన్నారు. వాళ్ల అభివృద్ధి మీ చేతుల్లో ఉన్నదని వాళ్లకు సహాయం చేస్తే ఈ చరిత్రలో మిమ్ములను మర్చిపోరని అనేక సందర్భాల్లో నాతో వెంకటేశ్వర్లు అన్నారని తెలిపారు. వారికున్న పట్టుదల కృషి ఈరోజు చూస్తున్న సభ ద్వారా నాకు తెలిసిందని హర్షధ్వనాల మధ్య సీతక్క ప్రకటించారు. ఉన్నత చదువులు చదువుకొని కృషి పట్టుదలతో శ్రమను ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా గత 25 సంవత్సరాల నుంచి తన కులం కోసం ఉద్యమిస్తున్న వెంకటేశ్వర్లు అభినందనీయులు అని సీతక్క అన్నారు.



ఉపకులాల ఆహ్వానం మేరకు సభకు విచ్చేసిన మంత్రివర్యులు సీతక్క కి పద్మశ్రీ గడ్డం సమయ కి డాక్టర్ జబర్దస్త్ రాజమోళి గారికి సింగర్ రమేష్ కి సింగర్ రజితకి అలాగే వివిధ కుల సంఘ నాయకులకు ఎమ్మార్పీఎస్ నాయకులకు పత్రిక విలేకరులకు వివిధ ఉపకులాల ప్రజలకు గడ్డం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్మికుల కడుపునింపే సంఘం సీఐటీయూ సలీం

సిఐటియు మండల సమన్వయ కన్వీనర్ ఆదిమల్ల సుధీర్.....!!



ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 13 కేతేపల్లి మండలం మండల కేంద్రంలో ఈరోజు సీఐటీయూ మండల సమన్వయ కమిటీ జనరల్ బాడి సమావేశ ఆదిమల్ల సుధీర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యం.డి.సలీం ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలం లో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి వారి సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తూ పాలక వర్గం, అధికారుల దృష్టికి తీసుకు పోయి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసిన సంఘం సీఐటీయూ సంఘం అని అన్నారు. ఈ ప్రాంతం లో ప్రజల్లో చైతన్యం పరిజ్ఞానం అధికంగా ఉన్న ప్రాంతం ఇక్కడి పోరాటాలు జిల్లా పోరాటాలకు ఆదర్శం గా నిలిచాయి అని గుర్తు చేశారు. కార్మికుల వైపున కార్మికుల గొంతు గా సీఐటీయూ పనిచేసి అనేక విజయాలు సాధించిన ఘనత ప్రత్యేకత సీఐటీయూ చరిత్ర అని అన్నారు. సందర్భంగా సీఐటీయూ మండల సమన్వయ కమిటీని ఎన్నుకోవటం జరిగింది. కన్వీనర్ గా ఆదిమల్ల సుధీర్ ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి సభ్యులు గా 16 మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు పెంజర్ల సైదులు, లక్కపాక రాజు, అధ్యక్షులు కోనేటి సైదులు, ఉపాధ్యక్షుడు తాళ్ల సైదులు, పెరిక జ్యోతి, కార్యదర్శి మాందాస్ సైదులు, గొల్లపల్లి వెంకన్న, శోభ,కోశాధికారి వంటల లింగయ్య,సోషల్ మీడియా కోటయ్య, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

డిండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త,





యూరియా కొరత రోజురోజుకీ తీవ్రమవుతోంది. తెల్లారి లేచింది మొదలు తిండి తిప్పలు మాని ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు బారులు తీరినా బస్తా యూరియా దొరకట్లేదు. ఓ వైపు పంట అదను దాటి పోతుండటంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలకు దిగుతున్నారు. సమయానికి యూరియా అందించక పోతే తీవ్ర నష్టాలు తప్పవని గగ్గోలు పెడుతున్నారు. మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు కళ్ల కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. సాగు పనులు జోరుగా నడుస్తున్న తరుణంలో రైతులు రోజుల కొద్దీ దుకాణాల ముందు నిరీక్షి స్తున్నారు. రేయి పగలు తేడా లేకుండా ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. పంటలు వేసిన 20 రోజుల్లోపే ఎరువులు చల్లాలని ఆ తర్వాత వేసినప్పటికీ దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిండి మండలకేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రం వద్ద ఉదయం 4 గంటల నుంచే రైతులు చెప్పులను వరుసలో పెట్టి పడిగాపులు కాశారు. రైతులు పెద్ద ఎత్తున బారులు తీరారు. రైతులను వేధిస్తున్న యూరియా కొరఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలతో సతమత మవుతున్న రైతన్నలకు యూరియా కొరత మరింత వేధిస్తోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎరువుల దుకాణాల ముందు చిన్నాపెద్దా తేడా లేకుండా బారులు తీరారు. మండలం లో యూరియా టోకెన్ల కోసం రైతులు గోడలు దూకి పరుగెత్తారు. వాన తెరిపినిచ్చిన నేపథ్యంలో పంటకు ఎరువు అందిద్దామని అనుకుంటే యూరియా కొరతతో దిక్కుతోచని స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు ఇతర పురుగుల మందులకు, యూరియా బస్తాలకు లంకె పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని ఇతర మందులు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో రైతులకు తక్షణమే యూరియాను సరఫరా చేయాలని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు అవసరమైన యూరియాను మన రాష్ట్రానికి వచ్చే విధంగా చూడాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా స్వామివారి మాస కళ్యాణోత్సవం

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13

నార్కెట్పల్లి మండల కేంద్రంలోని అత్యంత మహిమాన్వితమైన శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవాలయం లో స్వామి అమ్మవార్ల మాస కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం అర్చకులు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కన్నుల విందుగా కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సత్తయ్య యాదవ్ పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్,గంధం భాస్కర్ వాణి దంపతులు,ఇదుకుల్లా భిక్షమయ్య సునీత దంపతులు,దోసపాటి విష్ణుమూర్తి, మీలా సోమయ్య, పసునూరి రవీందర్, సామా కొండల్ రెడ్డి,బండారు రమేష్,దోసపాటి వేణు, అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు ఏజెన్సీ గ్రామాలలో కొత్త రోడ్లు నిర్మించాలి.

సిపిఐ పార్టీ ములుగు మండల ఏజెన్సీ జోన్ కార్యదర్శి కృష్ణయ్య



**ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన. జగ్గన్నగూడెం గ్రామం నుండి ఊటాయి రాంపూర్ వరకు సుమారు పదిహేను కిలోమీటర్ల కొత్త రోడ్లు నిర్మించాలి. కొత్తగూడెం మండలం. మరియు పంచిత్మపల్లి నుండి ములుగు మండలం ఖన్నాయిగూడెం వరకు నాలుగు కిలోమీటర్లు. కన్నాయిగూడెం గ్రామం నుండి లక్నవరం కట్ట వరకు నాలుగు కిలోమీటర్ల కొత్త రోడ్డు నిర్మించాలని. ములుగు మండలం కొత్తూరు యాపల గడ్డ నుండి ఐదు కిలోమీటర్లు పొట్లాపూర్ గ్రామం వరకు. నూతన రోడ్డు నిర్మించాలని. ఆయా గ్రామాల రోడ్లను భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు మండలం ప్రతినిధి బృందం మంకిడి . కృష్ణయ్య నాయకత్వంలో ఆయా రోడ్లను పరిశీలించడం జరిగింది. ములుగు మండలంలోని పొట్లాపూర్ గ్రామం నుండి నల్లమిల్లి మండలం కొండాపూర్ మరియు కోనాపూర్ గ్రామాల వరకు సుమారు 15 కిలోమీటర్ల కొత్త నిర్మించాలని డిమాండ్ చేసినారు. పరిశీలించిన అనంతరం సిపిఐ పార్టీ ఏజెన్సీ జోన్ కార్యదర్శి . మంకిడి. కృష్ణయ్య పాల్గొని మాట్లాడు తూ, ములుగు మండల ఏజెన్సీ గ్రామాలు ఆదివాసీలు అభివృద్ధి కావాలంటే. ఈ నూతన రోడ్లను ప్రభుత్వం నిర్మించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి. జోక్యం చేసుకొని ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఈ ప్రాంత నూతన రోడ్ల కొరకు ప్రయత్నం చేసి గిరిజనులను ఆదివాసులను ఆదుకోవాలని మనవి చేసినారు. ములుగు జిల్లా అధికారులు. సర్వే చేసి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ నూతన రోడ్ల పరిశీలన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు దబ్బకట్ల నరసయ్య. కల్తీ తిరుపతి. సంపత్. గొంది సాంబయ్య. ఆగమైన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎమ్మెల్యే

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13





అ నా రో గ్య ం తో బాధపడుతూ చికిత్స చేయించు కోవాలనుకునే పేదలకు పెన్నిధి ముఖ్య మంత్రి సహాయనిధి అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. పేదలకు వరం ముఖ్య మంత్రి సహాయ నిధి అని అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని నార్కెట్పల్లి మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత పెద్ద వ్యాధి అయినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్స పొందే అవకాశం ఉన్నందున అర్హులైన పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వడ్డె భూపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):





గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ళ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఇంటింటా ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సందర్భంగా పెన్షన్ దారుల ఓట్లను దండుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ.6000, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ.4000 పెంచుతామని హామీ ఇచ్చారని, రేవంత్ రెడ్డిని నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత దారుణంగా మోసం చేశారని విమర్శించారు. ఇప్పటికీ 22 నెలలు గడిచినా ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెంచడం లేదని, భూస్వాములకు రైతుబంధు, రైతు రుణమాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పేదలు, ఏ ఆధారం లేని వారైనా వికలాంగులు, వృద్దులు, వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారని, ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కూడా చలనం లేదని, అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. అనంతరం ఎంఎస్పి ములుగు జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జ్ కాడపాక శ్యామ్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా నిరసనగా ఈ నెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి చేపడతామని, అలాగే ఈ నెల 20న అన్ని గ్రామపంచాయితీల వద్ద మహాదీక్షలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యాచరణను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని, తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని, అలాగే నూతన పెన్షన్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.




## మండల ఇంచార్జ్ ఎంపీఓ గా శ్రీనివాస్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):


మండల ఇంచార్జ్ ఎంపిఓ గా గడల శ్రీనివాస్ కి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు ఆదేశాల మేరకు మండలంలోని నల్లగుంట గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గడల శ్రీనివాస్ కు మండల ఎంపీఓ గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు దేవరాజు తెలిపారు. వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీవెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చందూలాల్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో అతనిపై బదిలీ వేటు పడింది. దీంతో లక్నవరం గ్రామపంచాయతీకి బదిలీ చేసినట్లు, వెంకటాపూర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శిగా గతంలో విధులు నిర్వహించిన దూలం రఘు కి బాధ్యతలు అప్పగించినట్లు ములుగు జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు పేర్కొన్నారు. అయితే మండల ఇంచార్జ్ ఎంపీఓ గా చందూలాల్ విధులు నిర్వహించారని, బదిలీ వేటుతో నూతన ఇంచార్జ్ ఎంపిఓ ని నియమించినట్లు దేవరాజు తెలిపారు.

## రామప్ప శిల్పకళా అద్భుతం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం అమెరికా దేశానికి చెందిన బ్రాడ్, రాచెల్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామప్ప టెంపుల్ బ్యూటిఫుల్ అని, రామప్ప ఆలయాన్ని సందర్శించడం అదృష్టమని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని వారు కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట శశి ఉన్నారు.



# జంపన్నవాగును గాలికి వదిలే సినట్టేనా,,?

భక్తులకు వాగువద్ద భద్రతచర్య లేవి,,?

చూచికబోర్డులు పెట్టె చేతులు దులుపేస్తున్న అధికారులు,,

ఈ ఏడాది ప్రారంభంలోనె జన గాం యువకుడు బలి,,

నిర్లక్షపునీడలో అధికారులు,,



**మేడారం ప్రభాతవార్త 13** జంపన్నవాగును అధికారులు గాలికి వదిలేసినట్టేనా? అని పలుగ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేడారం మహజాతర సమీపిస్తుంది. భక్తులు ముందస్తుగా దేవతలను దర్సించుకునేందుకు వస్తున్నారు. జంపన్నవాగులో స్నానాలుచేసెందుకు వాగులొ దిగుతున్నారు వాగులోవరద పెరగడంతో మునిగి గల్లంతు అవుతున్నారు. వారంకిందట జనగాంకు చెందిన యవకులు స్నానాలకు దిగారు ఇందులో కానుగంటి ముకేష్ అనెయువకుడు దుర్మరణం చెందిన విషయం విదితమె. జంపన్నవాగు వద్దప్రమాద సూచిక బోర్డులు, ఏర్పాటు చేస్తామని ఎం,, ఐ అధికారులు, అటుపోలీసు అధికారులు అన్నారు. కాని 20 రోజులు దాటుతుంది ఇప్పటికి భక్తులకు వాగువద్ద భద్రతా చర్యలు చేపట్టిన దాఖలాలు లేకపోలేదంటున్నారు. రెండురోజులుగా భారీవర్షాలు కురుస్తున్నాయి. వాగుప్రవాహం పెరిగింది గజ ఈతగాళ్లు కూడ జాడలేరని మేడారం వచ్చిన భక్తులు వాగువద్దకు స్నానాలకు వచ్చినవాళ్లు తెలిపారు. మళ్లీ ఎవరైనా వాగులో మునిగి గల్లంతు అయితెనె అధికారులు మేల్కొనె విధంగా అన్నట్లుందనె ఆరోపనలు వస్తున్నాయి. భక్తులు వాగులోకి దిగకుండా రెండువైపుల నల్లాలను ఎక్కువగా ఏర్పాటు చేస్తెబాగుంటుందని అంటున్నారు. లేకపోతె భక్తులు వాగులోకి దిగకుండా జాలి ఏర్పాటు చేస్తెరక్షణగా ఉంటుంది. భక్తులు వందలల్లోవస్తున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో వేలసంఖ్యలో మేడారానికి వస్తున్నారు. జాతరంతా భక్తులతో కిటకిటలాడుతుంది. మళ్లీజిల్లాకలెక్టర్ దృష్టిపెడితె తప్ప నీటిపారుదల అధికారులు గాని పోలీసు అధికారులు గానిభక్తులకు భద్రతా చర్యలు చేపట్టకుండా జంపన్నవాగును గాలికివదిలేసినట్లుందంటున్నారు.

# తెలంగాణా అంబేద్కర్ సంఘం అత్యవసర సమావేశం.

**మంగపేట సెప్టెంబర్13, ప్రభాతవార్త.** తెలంగాణ అంబేద్కర్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రుల శ్రీహరి ఆదేశాల ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సెడ్రక్ అధ్యక్షతన హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగాణంలో అంబేద్కర్ సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సెడ్రక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ సిధాంతాన్ని, ఆలోచనా విధానాన్ని, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని అన్ని, గ్రామాలకు వ్యాప్తి చేయాలని, అందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని, అన్ని జిల్లాలు, డివిజన్ లు, మండలాలు, గ్రామాలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీలు వేసి అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశం లో ముఖ్యంగా ములుగు జిల్లా, మంగపేట, మండలంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా మంగపేట మండలం అంబేద్కర్ మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ కి నూతన మండల అధ్యక్షులు గా యెంపెల్లి వీరాస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గా బోడ రామచంద్రం ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీ మండలంలోని వివిధ గ్రామ కమిటీలను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఈ నూతన మండల కమిటీ, మంగపేట మండలంలోని సీనియర్ నాయకులు హాజరై గత 30సంవత్సరాల నుండి మంగపేట మండలంలోని అంబేద్కర్ సంఘం వ్యవస్థపాకులైన పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి, గోలి రమణ మనోహర్, గుళ్లగట్టు విజయరావు, సంజీవ, ధామళ్ళ రత్నకర్, బొక్క బాబురావు కీ.శే. గోనె తిరుపతి, బోడ రమణయ్య, టాక్ దిల్ బాగ్ సింగ్, కొట్టేపాక ఉప్పలయ్య ఈ సంఘం కోసం చేసిన కృషిని, సాధించిన విజయాలను, ఇటీవల మంగపేట అంబేద్కర్ సంఘం లో జరిగిన పరిణామాలను కులంకశంగా వివరించడం జరిగింది. తదనుగుణంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన మంగపేట మండల కమిటీ ఈ కమిటీ ఆధ్వర్యంలో నియామమించిన వివిధ గ్రామ కమిటీలు ఈ బ్యానర్ క్రిందనే కొనసాగుతాయని, స్పష్టం చేయడం జరిగింది. మిగతా ఏమైనా అంబేద్కర్ భావజాలలం తో పనిచేసే సంఘాలుగాని, ప్రజా సంఘాలు గాని ఈ సంఘం తో కలిసి పనిచేస్తే ఇబ్బంది ఏమి లేదుగాని, 1985 సంవత్సరంలోనే తెలంగాణ పేరు మీద రిజిస్టర్ కాబడి చట్ట బద్దత కలిగిన ఈ తెలంగాణ అంబేద్కర్ సంఘం పై వ్యతిరేకం గా ఎవరైనా పత్రికా ప్రకటనలు ఇచ్చినా, అసత్య ప్రచారం చేసినా తప్పకుండా చట్టరీత్యా క్రిమినల్ కేసులు పెట్టబడుతాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సెడ్రక్ తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యునిగా ఎడ్ల అర్జున్, ములుగు జిల్లా నూతన అధ్యక్షులు గా ఎడ్ల నరేష్, ఏటూరునాగారం సబ్ డివిజన్ అధ్యక్షులు గా బాసారికాని హరికృష్ణ, ఉపాధ్యక్షునిగా మోదుగు బాబును నియమిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సెడ్రక్ తెలియజేశారు. ఈ సమావేశం లో మంగపేట తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు గంగర్ల రాజారత్నం, మాజీ ఎస్ టి, ఎస్సి కమిటీ ములుగు జిల్లా సభ్యులు రాజమల్ల సుకుమార్ , ఎడ్ల నరేష్, బాసారికాని హరికృష్ణ, ఎడ్ల అర్జున్, యెంపెల్లి వీరాస్వామి, జాడి రాంబాబు, బాను పాల్గొన్నారు.



# మారుమూల తండా నుంచి మలేషియాకు

. అశోక్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్



ప్రభాతవార్త సుబేదారి:

మారుమూల తండా నుంచి మలేషియాకు వెళ్తున్న గుగులోతు అశోక్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. శనివారం హనుమకొండ జేఎన్ఎస్ లో జిల్లా క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు వెళుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్ ఖాన్ హాజరై మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మారుమూల తండ రతి రాం తండా జన్మించిన అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడ కోచ్ గా అంతర్జాతీయ స్థాయికి ఎదగారని గుర్తు చేశారు. అలాగే క్రీడలో అత్యున్న స్థాయి వరంగల్ నిట్ నుంచి ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ దగ్గర పీహెచ్ డీ చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలోనే మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు వెళ్తున్నారని చెప్పారు. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో క్రీడా స్టేడియాలు అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. ఎంత ఎత్తు ఎదిగితే అంత ఒదిగి ఉండే గుణం అశోక్ కుమార్ దని హర్షం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ హనుమకొండ డివైఎస్ఓ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ కు వెళ్లడం ఆనందదాయకమన్నారు. అశోక్ సారథ్యంలో జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో దూసుకుపోతున్నారని అభినందించారు. రెజ్లింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడా వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన ఎక్కడ పని చేసిన ఆ జిల్లా రెజ్లింగ్ లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దారని అభినందించారు. అనంతరం వివిధ క్రీడా సంఘాలు, కోచ్ లు అశోక్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లిల్లీ ఫ్రాన్సిస్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజలింగం, వివిధ క్రీడా అసోసియేషన్ల సభ్యులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు




## మాజీ మంత్రికి మతి భ్రమించి ధర్నా

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 13




రాయపర్తి మండల కేంద్రంలో పార్టీ మాజీ మంత్రి ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు తో రైతు లాగా ముసుగు వేయించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కనీసం 30 నిమిషాల పాటు రవాణా వ్యవస్థను స్తంభింప చేశారు. స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ గారు. చాకచక్యంగా మాజీ మంత్రిని ఎస్ఐ గారి వాహనం ఎక్కించడం జరిగింది. ఇట్టి ధర్నా కార్యక్రమం ముందస్తుగా టిఆర్ఎస్ నాయకులు ప్లాన్ ప్రకారం గా చేశారని, మాజీ మంత్రి అయిన దయాకర్ రావుకు తెలియదా కేంద్ర ప్రభుత్వం నుండి యూరియా కొరత ఉన్నదని అంతకుముందే బిజెపి ప్రభుత్వం లోని మంత్రి తెలియజేయడం జరిగింది, ఇది అంతా తెలిసి కూడా, ఎర్రబెల్లి దయాకర్ రావు ఇలా చేయడం సిగ్గుచేటు తలదించుకోవాల్సిన విషయం. రైతులు సక్రమంగా ఉండి యూరియా తీసుకుంటున్నారు. ఆలస్యం అవుతున్న విషయం రైతులకు కూడా తెలుసు కానీ 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, ఐదు సంవత్సరాలు మంత్రిగా ఉన్న దయాకర్ రావు కి,రైతుకి ఉన్న జ్ఞానం కూడా లేదా అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి. దుయ్యబట్టారు. ఇట్టి కార్యక్రమంలో, బ్లాక్ అధ్యక్షుడు అమ్యా నాయక్, వ్యవసాయ శాఖ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,, చిర్ర మల్లయ్య, మచ్చా కుమార్ స్వామి, గబ్బెట బాబు, , మల్యాల నరసింమూర్తి, కాంచనపల్లి వనగారాణి, వల్లెపు కుమార్, మైలారం గ్రామా పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మచ్చ నిలయ, రామ, యాకూబ్ , టౌన్ అధ్యక్షుడు మచ్చా రమేష్, టౌన్ జనరల్ సెక్రెటరీ, సోడెపు శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్, చేగొండ ప్రభాకర్, చెడుపాక నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 13



కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవ పక్షం కార్యశాల సన్నహ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ గారు హాజరై వారు మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగేసెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలు మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు.గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని మరియు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థి ని నిలబెట్టినవారు తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానంటే నమ్ముతారా అని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని అన్నారు ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ కనిగంటి కృష్ణారెడ్డి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన గందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు నిమ్మల అనిల్ మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజ్ యువ మోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ మండల కార్యదర్శి మందపూరి రాజశేఖర్ బిజెపి మండల నాయకులు వాసం ప్రశాంత్ బండారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్ కు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి


ప్రభాతవార్త సుబేదారి:



మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు హాజరుకానున్న హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను హనుమకొండ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శనివారం అభినందించారు. హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివై ఎస్ఓ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో హనుమకొండకు పేరు తీసుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 13రాయపర్తి



సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రధా నోపాధ ్యాయురాలు శ్రీమతి ఎస్. సరిత మాట్లాడుతూ –"హిందీ మన జాతీయ భాష. దేశంలోని అన్ని భాషల మధ్య హిందీకి ప్రత్యేక స్థానం ఉంది. విద్యార్థులు హిందీని నేర్చుకొని జాతీయ ఐక్యతకు తోడ్పడాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందీ కవితలు, కథలు, నృత్యాలు, పాటలు, నినాదాలతో పాల్గొన్నారు. హిందీ భాష ప్రాధాన్యతను వివరించే ప్రసంగాలు కూడా చేశారు. హిందీ ఉపాధ్యాయురాలు శ్రీమతి వి. సరితతో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జంగా రాఘవరెడ్డి

సెప్టెంబర్13 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)

కాజీపేట గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. జావేద్ కుమారుడి జన్మదిన వేడుకకు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, జంగా రాఘవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



# సొంత ఇంటి స్థలం కేటాయించాల్సిందే

**సిఐటియు ఆధ్వర్యంలో**

**కార్మికులతో ఓటింగ్ ద్వారా**

**అభిప్రాయ సేకరణ**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత రెండు రోజులపాటు బ్యాలెట్ ఓటింగ్ ద్వారా కార్మికుల అభిప్రాయాల సేకరణ చేపట్టారు. ఈ మేరకు శనివారం స్థానిక శ్రామిక భవనంలో విలేకర్ల సమక్షంలో బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పెట్టారు. ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించిన ఓటింగ్ లో సొంతింటి కల నెరవేర్చాలని 3000 మంది కార్మికులు పాల్గొని వారీ అభిప్రాయాన్ని బ్యాలెట్ పత్రంపై తెలియజేశారు. 21 మంది సొంతిల్లు, క్వార్టర్ కావాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు బంధు సాయిలు మాట్లాడుతూ... 40 వేల మంది సింగరేణి కార్మికుల యొక్క శ్రమ ఫలితంగా వేలకోట్ల రూపాయల లాభాల్లో సింగరేణి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్లు డివిడెంట్ రూపంలో సింగరేణి చెల్లిస్తూ ఉన్నదనీ, ఇంత శ్రమ చేస్తున్న సింగరేణి కార్మికులకు మాత్రం సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమన్నారు. సింగరేణి వ్యాప్తంగా 18 వేల సింగరేణి క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయని, 3200 క్వార్టర్లు శిధిలావస్థకు చేరుకున్నయని తెలిపారు. వేలాదికరాల భూమి సింగరేణి ఆధీనంలో ఉందని కార్మికులకు సొంతింటి నిర్మాణానికి ఇంటి స్థలం కేటాయించి, రూ.25 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చే వరకు కార్మిక సంఘాలు సంఘాల కతీతంగా పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన ఉండాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యత తీసుకోవాలని, మిగతా కార్మిక సంఘాలను ఏకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుర్రం దేవేందర్, దీకొండ ప్రసాద్, ఎం రాజేందర్, తోట రమేష్, బిక్షపతి, రవి కుమార్, రాజాకు, శంకరు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం

**లాభాల వాట 35 శాతం ఇవ్వాలి**

**కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలి**

**సమస్యలు పరిష్కరించకుంటేనే**

**స్ట్రక్చర్ కమిటీ సమావేశం**

**బహిష్కరించాం**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి**

**రాజ్ కుమార్**



**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

సింగరేణిలో నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ఇంతకుముందు జరిగిన స్ట్రక్చర్ మీటింగులో జరిగిన ఒప్పందాలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం నిరక్ష్య ధోరణి అవలంబిస్తుందని, అందుకోసమే హైదరాబాదులో సీఎండి స్థాయిలో స్ట్రక్చర్ కమిటీ ను బహిష్కరించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డెరైక్టర్ పా, ఒకసారి సంస్థ సి.ఎం.డితో తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుందని అన్నారు. సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తుందన్నారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ఎప్పటిలాగే యధావిధంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు. డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిరక్ష్యం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం నిరక్ష్య ధోరణి మానుకొని స్ట్రక్చర్ మీటింగులో అంగీకరించిన హామీలకు సర్క్యులర్ జారీ చేసి సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేయడానికైనా వెనుకాడేది లేదని రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ప్రైవేట్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమోళి, నాయకులు దేవా, గణేష్, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 35 వేల రూపాయల విలువగల గుట్కా పట్టివేత

**హనుమకొండ ఇన్స్పెక్టర్**

**మచ్చ శివకుమార్**



**సెప్టెంబర్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శనివారం హనుమకొండ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ మరియు క్రైమ్ టీం రావుఫ్ అశోక్ లు కాకాజీ కాలనీలో పెట్రోలింగ్ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు ఫోజె రామ్ మరియు దశరథులు స్కూటీ మీద కాకాజీ కాలనీ ఏరియాలో మూడు బ్యాగులలో నిషేధిత పొగాకు ఉత్పత్తులను వేసుకొని రవాణా చేస్తుండగా పట్టుకొని వారి దగ్గర ఉన్న సుమారు 35 వేల రూపాయల నిషేధిత పొగాకు ఉత్పత్తులను మరియు యాక్టివా మోటార్ సైకిల్ ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగినది అని ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దానం అడుక్కొచ్చిన భూమిని కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

**స్పందించిన ఎమ్మెల్యే**

**తహసిల్దార్ కు ఆదేశాల జారీ**

**ఎస్సీ కమ్యూనిటీ హాలుకు ఎమ్మెల్యే హామీ**

**ఎస్సీ కాలనీవాసుల హర్షం**

**చిట్యాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



దానం అడుక్కొచ్చిన భూమిని కాపాడాలని , మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీకి చెందిన కాలనీ ప్రజలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలసి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన బీరవోలు పాపిరెడ్డి తనకు చెందిన భూములు విక్రయిస్తున్న క్రమంలో ఎస్సీ కాలనీ కి చెందిన కీర్తిశేషులు ఆరేపల్లి ఆగయ్య, కటుకూరి నరసయ్య, ఆరపల్లి అంకుష్, మరి కొంతమంది గ్రామ పెద్దలు పాపిరెడ్డి కింద ఎట్టి చాకిరి చేశామని, తమ కాలనీకి దానంగా 10 గుంటల భూమిని ఇవ్వాలని కాళ్ళ వేళ్ళ పడ్డారు. దయార్ద్ర హృదయంతో ఉన్న పాపిరెడ్డి ఎస్సీ కాలనీకి సర్వే నంబర్ 809/1 లో ఆరు గుంటల భూమిని కేటాయిస్తూ అప్పటి సర్పంచ్ కొక్కుల సదానందం ఆధ్వర్యంలో 15121997 దాన పత్రాన్ని రాసి ఇచ్చారు. అప్పటినుండి ఖాళీగా ఉన్న స్థలంపై గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కన్నేసి విక్రయించేందుకు ఉపక్రమించారు. గుంటకు రూ లక్ష చొప్పున ఒప్పందం చేసుకుని ఓ బిజెపి మండల నాయకుడికి విక్రయించినట్లు సమాచారం. దానం అడుక్కొచ్చిన భూమిని విక్రయించరాదని, అమ్మిన, కొనుగోలు చేసిన వ్యక్తులకు గ్రామస్తులంతా హెచ్చరించినప్పటికీ భూమినీ క్రయవిక్రయాలు జరిపినట్లు ఎమ్మెల్యేకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆధారాలతో సమర్పించినట్లు పేర్కొన్నారు. దీనితో స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తహసిల్దార్ కు ఫోన్ చేసి దానం ఇచ్చిన భూమి పై సమగ్ర విచారణ జరిపి , బౌండరీ లైన్లు ఏర్పాటు చేయాలని, అందులో ప్రభుత్వ ఖర్చులతో కాలనీవాసులు కోరుకున్న విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపడతానని కాలనీ ప్రజలు కు హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్, తహసిల్దార్ లకు ఫార్వర్డ్ చేస్తున్నట్లు చెప్పారు. తమరి ఆధ్వర్యంలో దానం అడుక్కొచ్చిన స్థలంలో కాలనీకి ఉపయోగపడే విధంగా తమరి చేత శంకుస్థాపన చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో గ్రామ పెద్దలు కటుకూరి నరసయ్య, ఆరేపల్లి అంకుష్, దాసరపు సాంబయ్య, మహిళలు ముత్యాల వినోద, లక్ష్మి ్మ, శీలపాక సరోజన తోగర్ జ్యోతి, శీలపాక లక్ష్మి ్మ, దాసరపు భాగ్యమ్మ, ఏ కు సమ్మక్క, ముత్యాల లక్ష్మి ్మ, ల తో పాటు 50 మంది మహిళలు, యువకులు ఉన్నారు.

# దశలవారిగా సమస్యలు పరిష్కరిస్తాం

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**

దశలవారిగా సమస్యలు పరిష్కరిస్తాం అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేషన్ భవనంలో సమ్మె చేస్తున్న లా విద్యార్థులతో వినతి పత్రం తీసుకొని మాట్లాడారు. వైస్ ఛాన్సలర్ దేశీ పర్యటనలో ఉన్నందున ఆయన రాగానే ఒకసారి సంబంధిత అధికారులు, విద్యార్థులతో మాట్లాడతాం అన్నారు. రిజిస్ట్రార్ వెంట పరిష్కల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, లా కాలేజ్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చల్లా శ్రీనివాస్ తడితరులు పాల్గొన్నారు.



# టాల్‌మ్యాన్ ఏమైందీ నీ పౌరుషం..!!

**- కడియం ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోవడానికి భయం..!**

**- వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్**

**- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

టాల్ మ్యాన్ అని చెప్పుకునే కడియం శ్రీహరి ఏమైందీ నీ పౌరుషం.. డబ్బుకు అమ్ముడుపోయిన నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పుకోవడానికి కూడా భయపడి ఇప్పటివరకు స్పీకర్‌కు వివరణ ఇవ్వలేదని, ఇప్పటికైనా నీకు రోషం ఉన్నా పౌరుషం ఉన్నా వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా



చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోని సొనాలిక ట్రాక్టర్ షోరూం వద్ద నిర్వహించిన విలేక రుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కడియం శ్రీహరిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరికి సిగ్గు ఉంటే బీఆర్ఎస్ పార్టీనుంచి గెలిచిన నీవు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. నోటికాడి బుక్కను నా వద్దనుంచి తీసుకున్నాడని, అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ తరుపున సింగపురం ఇందిర కంచాన్ని లాక్కున్నాడని ఆరోపించారు. నీవు తీసుకున్న నిర్ణయం సమంజసమైతే వెంటనే రాజీనామా చేయాలని, నీ బిడ్డ భవిష్యత్‌కోసం పార్టీ ఫిరాయించారని, రెండువందల కోట్లరూపాయలకు అమ్ముడుపోయారని ఆరోపించారు. జనగామ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆరునెలల్లో కాంగ్రెస్ పార్టీ కూలిపోతుందన్న నీవు బేరం కుదిరిన తరువాత ప్రభుత్వం కూలకుండా కాంగ్రెస్‌పార్టీలోకి పోయి రేవంత్‌రెడ్డికి మద్దతు ఇచ్చారన్నారు. కొండామురళి అందుకే అన్నారని, అవినీతి తిమింగళం నీవు అని, ముప్పైఏళ్లయినా అప్పుడు ఎలా ఉన్నామో ఇప్పుడు అలా ఉన్నామని, నీ ఆస్తులు ఎంతపెరిగాయని ఆరోపించారు. అలాగే అరవైఐదేళ్లుగా ఎస్సీ రిజర్వేషన్‌ను అప్పనంగా వాడుకుంటున్నారని, ఏమాత్రం అంబేద్కర్‌మీద గౌరవం ఉన్నా, నైతిక విలువల మీద గౌరవం ఉన్నా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే స్పీకర్‌ను సైతం న్యాయస్థానానికి లాగుతామని రాజయ్య హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమోచన దినం - మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక దుర్గమ్మ దేవస్థానం వద్ద బచ్చన్నపేట మండల బీజేపీ మండలఅధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవపక్షం కార్యక్రమానికి కార్యశాల సన్నహసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈనెల 17నుంచి అక్టోబర్ 2వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండలకేంద్రంలో, గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గణేష్, సినయర్ నాయకులు దొంతుల చంద్రమోళి, పెండెం నగేష్, బేజాడి సిద్ధులు, మండల నాయకులు తిరుపతి, రాము, రాంబాబు, పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడుగా మాల్యానాయక్

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా భూక్య



మాల్యనాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో భూక్యా హుస్సేన్ నాయక్ అధ్యక్షతన నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బానోత్ మహేందర్, నేతావత్ వీరన్న, ప్రధానకార్యదర్శి మాలోతి నరసింహ, అధికార ప్రతినిధిగా మోహన్, సోషల్ మీడియా ఇన్చార్జ్‌గా మూడ్ తిరుపతి నాయక్, రాజు, కేతావత్ సంతోష్‌నాయక్, కోశాధికారి మూడు ధర్మ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బానోతు వెంకటి నాయక్. కొర్ర సక్రునాయక్, భూక్య జేతిరామ్, బన్ సూర్య, జేత్ మాల్, రాందాస్, బిచ్చ, శంకర్, దేవాస్వామి చందర్, పాల్గొన్నారు.

## స్వాగత తోరణానికి అడ్డుఉన్న లైన్‌ల తొలగింపు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

మండలంలోని కొడవటూరు కమాన్ వద్ద నిర్మించబోతున్న స్వాగత తోరణానికి విద్యుత్ లైన్లు అడ్డుగా ఉండటం వల్ల నిర్మాణానికి ఇబ్బంది ఉండడం గమనించి సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి విద్యుత్ కాంట్రాక్టర్ ముశిని రాజును సహాయం కోరగా ముసినిరాజు తన సొంత ఖర్చులతో స్వాగత తోరణానికి అడ్డువస్తున్న



విద్యుత్ లైన్లను మరొక చోటికి మార్పించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముసిని రాజుకు సిద్ధేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని స్వాగతం తోరణానికి సహకరించిన వారికి కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ కర్ణాకర్‌రెడ్డి, దేవస్థానం సిబ్బంది లక్ష్మీకాంతరెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ ముసిని భాను సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

*తరిగొప్పుల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని, ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని తరిగొప్పుల మండలకేంద్రంలో సిపిఎం నాయకులు శనివారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తరిగొప్పుల శాఖ కార్యదర్శి చింతల రాజు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక పాలన పార్టీల పతనానికై జనగామ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 17న జరిగే భారీ బహిరంగ సభను అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కట్ల కృష్ణమూర్తి, రాజమైన శీను, పొన్నాల పరిశి, ఆసరి కుమార్, ఏనుగుల అయ్యాలం, కల్వకుంట్ల పరిశీ, పిల్లి కరుణాకర్, ఎదునూరి నరసయ్య, మర్రి రవి, పున్నల రాజు, తుమ్మల అశోక్, తాళ్లపల్లి వెంకటేష్, పాండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ చెస్ పోటీలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

గుడాల భూమయ్య జ్ఞాపకార్థం ప్రతీసంవత్సరం నిర్వహించే గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్‌వారి చెస్ ఛాంపియన్షిప్ స్కూల్ లెవెల్ పోటీలు



శనివారం అరబిందో హైస్కూల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా 9సంవత్సరాల నుంచి 14సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో శ్రేయస్, అరుణ్, మనోజ్, అనీష్, లక్ష్మి ప్రణతి, శ్రీ సాహిత్య ఫైనల్స్‌కి అర్హత సాధించారు. గెలుపొందిన విద్యార్థులని స్కూల్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ కస్పారెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ఛైర్మన్ గుడాల శ్రీను, కో-ఛైర్మన్ వేణు, శ్రీధర్, స్కూల్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాసాల సంతోష్ కుమార్‌ను పలువురు ప్రశంసించారు.

## ఓపెన్ స్కూల్ పది-ఇంటర్ ప్రవేశ తేదీ పొడగింపు

*తరిగొప్పుల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

చదువు మధ్యలో మానేసిన వాళ్లు మళ్లీ చదువుకోవడానికి పదవ తరగతి/ ఇంటర్మీడియట్ పూర్తి కానటువంటి వారు అడ్మిషన్ తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18వ తేదీ వరకు ఎటువంటి అపరాధము రుసువు లేకుండా అడ్మిషన్ తీసుకోవడానికి మరోఅవకాశాన్ని ఇవ్వడం జరిగిందని, కావున పదవ తరగతి, ఇంటర్ ప్రవేశాలను వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని నెల్లుట్ల జానకి ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. జడ్పిహెచ్ఎస్ బాలికలు తరిగొప్పులలో ఓపెన్‌స్కూల్ ఇన్చార్జి బానోత్ వసంత్ కుమార్ సెల్ నెంబర్ 9989733085 ని సంప్రదించి అడ్మిషన్ పొందగలరని తెలిపారు.

## ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

*నర్మెట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దండ్యాల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా సేవాపక్షం కార్యశాల సన్నాక సమావేశాల్లో భాగంగా పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని వినాయక గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. కేంద్రపార్టీ పిలుపుమేర ఈనెల 17నుండి అక్టోబర్ 2వరకు పక్షం రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు బైరగోని ఆంజనేయులు, రంగు మురళి, మెతుకు సిద్ధులు, రాజు కరుణాకర్, నరేష్, జంగిడి నాగేశ్వర్, రాజబోయిన శ్రీనివాస్, గోపాల చారి, బైకాన్ రంజిత్, నాగరాజు, శివ, గంగం గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

# యువకులు రాజకీయంగా ముందుకు రావాలి

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



యువకులు రాజకీయంగా ముందుకు వచ్చినప్పుడే ప్రజా అభివృద్ధి సాధ్య పడుతుందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం ఇప్పల్ తండాకి చెందిన యువకులు బానోత్ సాగర్,బానోత్ నూతన్,ధరావత్ అనిల్,పితావత్ సునీల్,అజ్మీరా రాజుకుమార్,జాటోత్ నవీన్,ధరావత్ అఖిల్,ధరావత్ జగన్,బానోత్ లోకేష్,ధరావత్ సంజు,జాటోత్ సుమన్,బానోత్ ఈశ్వర్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,సొనబోయిన సిద్దుల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన రాణా సమక్ష యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై,పేద బడుగుబలహీన వర్గాల కోసం ఆయన చేస్తున్న సేవను,తెలంగాణ రాష్ట్రంలో మోదీపై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి పార్టీలోకి విచ్చేస్తున్నారు. తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు, ఎంపీటీసీ, జడ్పిటీసీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది, ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుంది. కానీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని ,యువకులను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్, బిజెవైఎంనర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పురాణీ దేవేందర్, సుమన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెన్షన్లను వెంటనే పెంచాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్రంలోని వికలాంగులు వృద్ధులు వితంతువులకు, ఆసరా పెంచిందారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు పెంచి ఇస్తామన్నపెన్షన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన మండల కార్యాలయాల ముందు నిర్వహించే మహాధర్నాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల ముందు జయప్రదం చేయాలని ఎం ఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు మరియు ఆసరా పెంచిందారులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో పెన్షన్లను పెంచి వెంటనే అమలు చేయాలని లేనియెడల రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు మరియు ఆసరా పెన్షన్ దారుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు పక్క రాష్ట్రంలో ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీ ప్రకారం తాను మాట ఇచ్చిన మేరకు తన రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు, వికలాంగులకు మరియు ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు వచ్చి 20 నెలలు దాటిన ఇప్పటివరకు పెన్షన్లు ను పెంచి ఇవ్వటంలో అలసత్వం వహించటం సరికాదన్నారు. ఈ సభలో పార్వపల్లి సదానందంమాదిగ, నల్లబెల్లి పద్మ, కర్ణం చిన్న, కట్టయ్య, బొట్టుకే నాగమ్మ, నల్లవెల్లి చంద్రయ్య, కన్నం కట్ట మల్లయ్య, బొటిక లచ్చమ్మ, నల్లబెల్లి బిక్షపతి, నల్లబెల్లి పాణి, రామదాసు శ్రీను పాల్గొన్నారు.

## యాత్రాదానం కార్యక్రమంతో భాగస్వాములు కావాలి

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



యాత్రాదానం అనే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ దాతలను కోరారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం పొందుతారు. సంతోషకరమైన రోజుల్లో ఈ యాత్ర ద్వారా ఇతరులలోనూ ఆనందాన్ని పంచుకోవచ్చునని సమాజహితానికి ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు ఈ యాత్రాదానం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం కార్యక్రమాన్ని ఆర్టీసీ ప్రారంభించి యాత్రాదానం బస్సుల బుకింగ్ కోసం నర్సంపేట డిపో 9959226052, 9866314253 నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ తెలిపారు.

## ఘనంగా హింది దివస్ దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన అక్షర ద స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో ముందస్తుగా హింది దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డా.వనజ హాజరై మాట్లాడుతూ 1949 భారత రాజ్యాంగ సభ హిందిని దేశ అధికారిక బాషగా దేవనాగరి లిపిలో స్వీకరించిన రోజును గుర్తు చేసుకోవడానికి ఈ రోజును జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి రాజేశ్వర్‌రెడ్డి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ జి.భవాని, సిఎవో సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం కలిసి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట బస్టాండ్ లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సమర్పించినట్లు అదే విధంగా నెక్కొండ బస్టాండ్ ఆవరణంలో సీసీ ఫ్లాట్ఫార్మ్ నిర్మించాలని కోరినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జెడ్పీటీసీ సింగ్‌లాల్ ఉన్నారు.

## బీరప్ప సంక్షేమ సంఘం మండల కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం నూతన మండల కమిటిని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సంపేట సంఘానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన కమిటీ అధ్యక్షులుగా కుండె కుమారస్వామి, గౌరవ అధ్యక్షులుగా బుర్రి యాదగిరిలు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా వీరనవీన్, కార్యదర్శిగా చిట్టె కుమారస్వామి, కోశాధికారిగా సిద్దెన రమేష్‌లు ఉన్నారు. అలాగే సలహాదారులుగా మరాటి కట్టయ్య, కెంచ అనిల్, మరాటి రవి, కోరె రవి, బొల్లి వాసు, మేడి రమేష్, కోరె శివకుమార్‌లు ఉన్నారు. కాగా కమిటీ ఎన్నికల ఇంచార్జిగా అమ్ము రాజేష్, బండి రాజ్‌కుమార్, కంకల రాజులు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కమిటి బాధ్యులు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో కమిటిని బలోపేతం చేస్తామన్నారు. త ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కదారి సాయిలు, మరాటి రాజు, రాములు, మండల రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## బాలాజీలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో శనివారం ఘనంగా హిందీ భాషా దినోత్సవంను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని హిందీ భాషా దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు .భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడిందని ,గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణ ఎనిమిదవ షెడ్యూల్లో హిందిని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తించిందని,గుర్తు చేశారు. అప్పటినుండి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. బీహార్ రాజేంద్ర సింహ తన 50వ పుట్టినరోజు 14 సెప్టెంబర్ 1949 సందర్భంగా హిందీని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా స్వీకరించారని , దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీ 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని తెలిపారు. అనంతరం హిందీ భాషో పాధ్యాయుడు ఎం.డి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులందరూ హిందీ భాషలో కవితలు ,గేయాలను చార్ట్ పై రాసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విష్ణులత, నరసింహస్వామి, లలిత, ఎస్ .రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకంపాహాడ్ యువతికి ఆల్ఇండియా తొమ్మిదవ ర్యాంకు

మరిపెడ, సెప్టెంబర్13, ప్రభాతవార్త:



మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామానికి చెందిన తప్పెట్ల నాగేష్-స్వర్ణ చిన్న కుమార్తె తప్పెట్ల ప్రగతి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌లో ఫలితాల్లో కీటకశాస్త్రం, నెమటాలజి సబ్జెక్టులలో ఆల్ఇండియా తొమ్మిదవ ర్యాంకు సాధించింది. ఎస్సీ వర్గంలో ఆల్ఇండియా మొదటి ర్యాంకు సాధించింది. ఆల్ ఇండియా ర్యాంక్ రావడంతో తప్పెట్ల ప్రగతిని రాజకీయ నాయకులు, అధికారులు, స్థానికులు అభినందనలు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో తల్లిదండ్రుల సమావేశాలు

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్13, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా వసతిగృహాల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు జిల్లా శాఖ అభివృద్ధి అధికారి మాడిశెట్టి నర్సింహస్వామి తెలిపారు. జిల్లా పరిధిలో మొత్తం 24వసతి గృహాల్లో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశాల్లో ఇచ్చిన సలహాలు, సూచనలను విద్యార్థులు తప్పకుండా పాటించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు.

# హాస్టల్ విద్యార్ధికి కరెంట్ షాక్

**ఆసుపత్రిలో చికిత్స**

**వార్డెన్‌పై చర్యకు డిమాండ్**

**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

చెట్టు కొమ్మలు కొడుతుండగా కరెంట్ షాక్ తగిలి హాస్టల్ విద్యార్ధి తీవ్రంగా గాయపడిన సంఘటన భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం ఎస్టీ హాస్టల్‌లో చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం ఎస్టీ హాస్టల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్ధి రాజేందర్‌తో పాటు మరో ఇద్దరు విద్యార్ధులను చెట్టు కొమ్మలను కొట్టాలని ఆ హాస్టల్ వార్డెన్ రాంగోపాల్‌రెడ్డి ఆదేశించటంతో చెట్టు ఎక్కి



కొమ్మలు కొట్టడం జరిగింది. ఈ క్రమంలో కరెంట్ షాక్ తగలటం వలన ఇద్దరు విద్యార్ధులు కింద పడగా, రాజేందర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో వెంటనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి హుటాహుటిన తీసుకురాగా ప్రాధమిక చికిత్స జరిపారు. ఇదిలా ఉండగా గాయపడిన రాజేందర్ తండ్రీ వార్డెన్ నిర్లక్ష్యం వలన తన కుమారుడు గాయపడ్డాడని భూపాలపల్లి పోలీసులుకు సేవాలాల్ సేన విద్యార్ధి విభాగం రాష్ట్ర అద్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ ఆద్వర్యంలో పిర్యాదు చేశాడు. మెరుగైన వైద్య పరీక్షల కోసం సంతోష్ నాయక్ వరంగల్‌లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా రాజేందర్ చికిత్స పొందుతున్నాడు. వార్డెన్ హాస్టల్‌లో ఉన్న విద్యార్ధులతో ఇటువంటి పనులు చేయించటం వలన ప్రాణాల మీదికి వచ్చిందని, విద్యార్ధుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వార్డెన్ రాంగోపాల్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన విద్యార్ధి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్, పిఎస్‌ఎఫ్‌ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా అద్యక్షుడు పసుల వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# కేటికే ఆరవ గనిలో ప్రమాదం

**కార్మికునికి తీవ్ర గాయాలు**

**ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాలు**

**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో జరిగిన ప్రమాదంలో కోల్‌కట్టర్ కార్మికుడు రాదండి మొండయ్య తీవ్రంగా గాయపడ్డారు. గని ప్రమాదంలో గని కార్మికుడు రాదండి మొండయ్య తీవ్రంగా గాయపడగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా గని ప్రమాదం పట్ల పలు కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో శనివారం 15 లెవల్ వన్ సీంలో విధులు నిర్వహిస్తున్న కోల్‌కట్టర్ రాదండి మొండయ్యతో పాటు మరో కార్మికుడు మనోజ్ ఒక్క సారిగా 6 ఫీట్ల పైకప్పు పడటం వలన అందులో కురుకుపోయాడు. తోటి కార్మికులు వెంటనే మట్టి పెళ్లలను తొలగించగా మనోజ్‌కు స్వల్ప గాయాలు కాగా, మొండయ్యకు మోకాలు, తొంటి బాగాలు విరగటంతో భూపాలపల్లి సింగరేణి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా గనిలో రక్షణ చర్యలు ఆ గనికి చెందిన అధికారులు చేపట్టనందున పలు ప్రమాదాలు జరిగినట్లు ఆ గనికి చెందిన కార్మికులు ఆరోపిస్తున్నారు. కేటికే 6వ గనిలో జరిగిన ప్రమాదంను తెలుసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ సంఘటన వివరాలను తెలుసుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికున్ని పరామర్శించారు.

**కార్మిక సంఘాల ఆగ్రహం :** కేటికే 6వ గనిలో రాదండి మొండయ్య గాయపడిన సంఘటనకు సింగరేణి యాజమాన్యం పూర్తి భాద్యత వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ రత్నం అవినాష్, బ్రాంచీ సెక్రటరీ బాషనపల్లి కుమారస్వామి, ఫిట్ సెక్రటరీ సురేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ఉపాద్యక్షులు కంపేటి రాజయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు కామెర గట్టయ్య, శ్రామికశక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకరన డిమాండ్ చేశారు. 1 సీం ఎస్‌ఎస్ 6లో సైడ్ బాటం పనులు జరుగుతున్న సమయంలో రూప్ బాగా లేదని కార్మికులు ముందుగానే అధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోనందున ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఎటువంటి అనుమతి లేని పని స్థలాల్లో అధికారులు కార్మికులతో పనులు చేయించటం వలన ఈ ప్రమాదం సంబవించినందున ఇందుకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రభుత్వం కృషి

**రూ.903 లక్షలతో గ్రావెల్, బీటీ రోడ్లు**

**నాపాక దేవాలయ నిర్మాణ పనులకు**

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**

**చిట్యాల సెప్టెంబరు,13, ప్రభాతవార్త :**

గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఒడితల నుండి మొరంచవాగు వరకు రూ.50 లక్షలు ఆర్ అండ్ బీ రోడ్డు ఒడితల నుండి బద్దిపో చమ్మ ఆలయం వరకు రూ.50 లక్ష లతో రోడ్డు నిర్మాణ పనులు, జడల్ పేట గ్రామంలో జడల్ పేట నుండి పాసిగడ్డ తండా వరకు రూ.162 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, రామచం ద్రా పూర్ గ్రామం నుండి శాంతి నగర్ వరకు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, పంచా యతీ రాజ్ రోడ్డు గుంటూరు పల్లి నుండి చిట్యాల రోడ్డు వరకు రూ.144 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, చింతకుం టరామయ్యపల్లి గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.10లక్షలతో రోడ్డు నిర్మాణ



పను లు,.నాపాక దేవాలయం నుండి మామిడితోట వరకు రూ.40 లక్షలు, ఎస్సీ కాలనీ నుండి మొరంచ బ్రిడ్జి వరకు రూ.20 లక్షలు, చెంచుకాలనీ నుండి పాశిగడ్డ తండా వరకు రూ.2 07 లక్షలతో రోడ్డు నిర్మా ణ పనులు, నాపాక సర్వతో భద్ర ఆలయంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. అనంత రం రూ.100 లక్షలతో ఆలయం లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు శంకు స్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామీణ రహ దారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుప డతాయని, అన్నారు .ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకా ల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుం టామని పేర్కొన్నా రు. నియోజకవర్గంలోని ప్రతి గ్రా మానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉ మ్మడి శ్రీదేవి సత్యనారాయణ,ఎంపీడీవో జయ శ్రీ,, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుప తి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ నాయకులు పులి తిరుపతిరెడ్డి, కామెడీ రత్నాకర్ రెడ్డి చిలకల రాయకో మూరు దొడ్డి కిష్టయ్య గడ్డం కొమురయ్య మన్నెం శ్రీనివా సరావు పువ్వాటి వెంకటేశ్వర్లు , గుర్రపు తిరుపతి,నక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మహిళలకు ఆపరేటర్‌లుగా అవకాశం

**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**



సింగరేణిలో పని చేస్తున్న మహిళలకు భారీ యంత్రాలు నడిపేందుకు ఆపరేటర్లుగా అవకాశం కల్పించుటకు యాజమాన్యంను ఒప్పించటం జరిగిందని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) రాష్ట్ర మహిళా విభాగం అద్యక్షురాలు మద్దినేని శేషారత్నం తెలిపారు. సింగరేణి ఉన్నత స్థాయి అధికారులతో ఇటివల ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ చర్చలు జరిపి ఒప్పించటం జరిగిందని వెల్లడించారు. జనక్‌ప్రసాద్ చేపట్టిన చొరవతో సింగరేణిలో ఇప్పటికే కొంత మంది మహిళా ఉద్యోగులు సెక్యూరిటి గార్డులుగా విధులు నిర్వహించటం జరుగుతుందని, ఓపెన్‌కాస్టులలో భారీ యంత్రాలను నడపటం కోసం ఆసక్తి కలిగిన వారి నుండి ధరఖాస్తులను కోరటం జరుగుతుందన్నారు. బదిలీ వర్కర్‌లుగా పనిచేస్తూ 35 ఏళ్ల దాటి కనీస విద్యార్హత 7వ తరగతి పాస్ అయిన వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. సింగరేణిలో మహిళలకు మరో అవకాశం కల్పించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శేషారత్నం వెల్లడించారు.

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో జరిగిన ప్రమాదంకు కారకులైన సింగరేణి అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని శ్రామికశక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు చంద్రగిరి శంకర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. కేటికే 6వ గనిలో రూఫ్ పాల్ మూలంగా కోల్‌కట్టర్ కార్మికుడు రాదండి మొండయ్య తీవ్రంగా గాయపడటం జరిగిందన్నారు. సింగరేణి అధికారులు రక్షణ సూత్రాలు పాటించకపోవటం వలన తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు గాయపడటంతో పాటు ఒక్కో సారి ప్రాణాలను సైతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలపై రక్షణ శాఖకు చెందిన అధికారులు సమగ్ర విచారణ జరిపి సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సింగరేణి సి అండ్ ఎండికి ఘన సన్మానం

**భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

భూపాల్ పల్లి ఏరియాలో తేనెటీగల పెంపకంపై శిక్షణ మరియు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి స్ట్రక్చర్ కమిటీ నాయకులు షేక్ హుస్సేన్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నాయకులు భరత శ్రీనివాస్, అప్పని రాములు, గాజుల మల్లయ్య, కంకణాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**-మాజీ ఎంపి మాలోతు కవిత**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్13,ప్రభాతవార్త:



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ షేక్ మధార్ ఆధ్వర్యంలో జరిగిన స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్‌లో పాల్గొని విజయం సాదించిన విద్యార్థులకు బ్యాడ్జీలు అందించి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ చదువుల్లో, క్రీడల్లో రాణించాలన్నారు. అలాగే నాలుగు హౌస్‌ల్లోని విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. తాను కూడా ఇంటర్మీడియెట్ శ్రీచైతన్య కళాశాలలో చదివానని, పట్టణంలో నాణ్యమైన విద్య అందిస్తున్న శ్రీచైతన్య మేనేజ్‌మెంట్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఎలక్షన్స్‌లో హెడ్ బాయ్ దిలీప్‌కుమార్, హెడ్ గర్ల్ నసీమా, స్పోర్ట్స్ కెప్టెర్ కార్తీక్‌నాయక్, సిసిఎ కెప్టెన్ బిందుప్రియ, డిప్యూటి హెడ్‌బాయ్ శ్రీతన్, డిప్యూటి హెడ్ గర్ల్ అక్షర, మొగల్స్ హౌస్ కెప్టెన్ హేమంత్, వైస్‌కెప్టెన్ నిహారిక, సీజర్స్ కెప్టెన్ సాయి వర్షిత్, వైస్‌కెప్టెన్ సహస్ర చౌహాన్, పారోస్ కెప్టెన్ తనీష్, వైస్ కెప్టెన్ శ్రీకృతి విజయం సాదించగా వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డీన్ నరేష్, వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రీప్రైమరీ ఇంచార్జ్‌లు షహనాజ్, ప్రవల్లిక, ఏవో సుధాకర్, పిఈటిలు యాకయ్య, రాకేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## యూరియ కొరతతో రైతుల ఇబ్బందులు

బయ్యారం,సెప్టెంబర్13,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజెపి పార్టీ మండల నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా రైతులు యూరియా కోసం బారులు తీరడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌పై రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని, రాష్ట్రంలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు.

## మృత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గార్ల,సెప్టెంబర్13,ప్రభాతవార్త:



మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన భూక్య బలరాంనాయక్ మరణించగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ బౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుంటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట గంగావత్ అశోక్‌నాయక్, బాదావత్ రాందాస్, మోతిలాల్, అనిల్, ఉదయ్, తరుణ్ తదితరులు ఉన్నారు.

**-బుద్దారంలో..:** మండలంలోని బుద్దారం గ్రామంలో సంపసాల వెంకన్న, రామకృష్ణల మాతృమూర్తి మరణించడంతో మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శీలంశెట్టి రమేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్, కొండలరావు, బిక్షం, మోహన్, మహేష్, రాము, వినయ్, వినోద్, అశోక్, సతీష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనార్టీ గురుకులాల్లో హిందీ భాషా దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్13,ప్రభాతవార్త:




భారతదేశంలో హింది భాష అనేది జాతీయ సమైక్యతకు ప్రతీక అని జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ నరేష్ అన్నారు. శనివారం స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలలో హింది ఉపాధ్యాయురాలు వేముల కల్పన, ఆర్ట్ టీచర్ రామకృష్ణ ప్రోత్సాహంతో విద్యార్థులు 30చార్ట్‌లను తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హింది ఉపాధ్యాయురాలు కల్పన మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో అఖిలభారతాన్ని జాగృతం చేసి జాతిని ఏకతాటిపై నడిపేందుకు హిందిభాష దోహదపడుతుందని అన్నారు. భారత రాజ్యాంగం దేవనగరి లిపిలో హిందిని యూనియన్ అధికార భాషగా స్వీకరించిందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇమాముద్దిన్, వికాస్, రామన్న, లక్ష్మణ్, సురేందర్, రవి, సాదత్ సిద్ధిఖి, మహేష్, వెంకన్న, మూర్తి, వార్డెన్ ఇస్మాయెల్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-రాజీ మార్గమే రాజా మార్గం**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ప్రశాంతమైన జీవన విధానానికి రాజీ మార్గమే రాజా మార్గమని ఇరువర్గాలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ భార్యభర్తల తగాదాల వల్ల అనేక కేసులు నమోదు అవుతున్నాయని, వీటన్నింటికి వారి మధ్య సహృద్భావమే పరిష్కారం అన్నారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుంటే కక్షిదారుల విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కోర్టు కేసుల్లో తీర్పు అయినట్లైతే అప్పీళ్లకు వెళ్లే అవకాశం ఉంటుందని, లోక్ అదాలత్‌లో అవార్డుపై అప్పీళ్లకు అవకాశం లేదని ఇది సుప్రీంకోర్టు తీర్పుతో సమానం అన్నారు.

-జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్.శాలిని మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తక్కువ సమయంలో అంతిమమైన పరిష్కారం లభిస్తుందన్నారు.

**-జాతీయ లోక్ అదాలత్..**

కాగా మోటారు వాహన ప్రమాదానికి సంబందించి 15కేసులు, క్రిమినల్ కేసులు రాజీపడినవి 104, క్రిమినల్ కేసులు నేరం ఒప్పుకున్నవి 116, చెక్‌బౌన్స్-2, సివిల్-8, సైబర్‌క్రైమ్-22, సెకండ్‌క్లాస్ కోర్టు నేరం ఒప్పుకున్నవి-865కేసులు మొత్తంగా 1132కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు.

**-న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో..**

ప్రిలిటిగేషన్, ట్రాఫిక్, బిఎస్ఎన్ఎల్, బ్యాంక్, విద్యుత్‌శాఖ మొత్తంగా 5350కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. అదేవిధంగా తొర్రూరులో 301కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు.

ఈ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు స్వాతిమురారి, కృష్ణతేజ్, అర్వపల్లి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌చందర్, న్యాయవాదులు, ఆయా బ్యాంక్‌ల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

గార్ల,సెప్టెంబర్13,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15,16తేదీల్లో స్పాట్ అడ్మిషన్‌లు ఉన్నాయని విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మోటార్ ఆన్‌చేయకున్నా బోర్ నుండి ఉబికి వస్తున్న నీరు

బయ్యారం,సెప్టెంబర్13,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని లింగగిరి రెవెన్యూ పరిధిలోని గ్రామంలో బయ్యారం చెరువు నుండి లింగగిరి గ్రామానికి వెళ్లే రహదారిలో బయ్యారం పెద్దచెరువు లోతట్టు సమీప ప్రాంతంలో బయ్యారం చెరువు నీరు నిండుకుండలా ఉండడంతో ఒక రైతు పొలంలో బొర్వెల్ నుండి నీరు ఉబికి బయటకు వస్తుంది. ఈ విషయాన్ని రహదారి వెంట ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమనించి ఒకింత ఆశ్చర్యానికి లోనవుతున్నారు. బోరు నుండి నీరు ఉబికి వస్తున్న విషయాన్ని గమనిస్తూ గంగమ్మ తల్లి గళగళ పారుతుందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్సీ బాలికల వసతి గృహంలో పేరెంట్స్ మీటింగ్

గార్ల,సెప్టెంబర్13,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సూచనల మేరకు శనివారం గార్లమండలకేంద్రంలో స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి పి.కవిత మాట్లాడుతూ వసతిగృహంలో విద్యార్థినిలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉద్యోగాలు చేస్తూ సమాజానికి దోహదపడాలన్నారు. వసతిగృహంలో విద్యార్థులకు కల్పించే వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్, ఏరియా ఆసుపత్రి మహిళా నర్సింగ్ సిబ్బంది స్వప్న, సునీత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మెద కాన్సెప్ట్ స్కూల్లో కరాటే లో బ్లూ బెల్ట్ !! బ్రౌన్ బెల్టులు సాధించిన విద్యార్థులు

సెప్టెంబర్13 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)

కాజీపేట రహమత్ నగర్ మెద కాన్సెప్ట్ స్కూల్లో కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన 9 మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ఇద్దరు బ్లూ బెల్ట్ సాధించారు ,సీనియర్ కరాటే మాస్టర్,ఐ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బ్రౌన్ బెల్ట్ విత్ డాష్ (ఐ క్యు) షింక్యోకుషిన్ కరాటేలో అధునాతన బ్రౌన్ బెల్ట్!!బ్లాక్ బెల్ట్ ముందు చివరి బెల్ట్!!.బ్లాక్ బెల్ట్ పొందడానికి ప్రయత్నించే ముందు ఒక విద్యార్థి కనీసం 12 నెలలు దానిని కలిగి ఉండాలి.రెడ్ బెల్ట్ చేరుకున్న తర్వాత,



బ్రౌన్ బెల్ట్ ప్రయత్నించడానికి కనీస అర్హ!!త50 తరగతులు మరియు 6 నెలలు!!. విద్యార్థి ఎంత త్వరగా గ్రేడ్ పొందుతాడో ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది: విద్యార్థి శిక్షణ యొక్క ఫ్రీక్వెన్సీ.విద్యార్థి శిక్షణలో తీవ్రత.కరాటేలో బ్లూ బెల్ట్ అనేది ఒక నిర్దిష్ట ర్యాంకును సూచిస్తుంది, ఇది విద్యార్థి ప్రాథమిక కరాటే నైపుణ్యాలలో ప్రావీణ్యం సాధించి, మరింత అధునాతన పద్ధతులకు వెళుతున్నాడని ,తెలియజేస్తుంది.!!ఈ దశలో, విద్యార్థులు కొత్త కదలికలను నేర్చుకోవడంతోపాటు, ఇప్పటికే నేర్చుకున్న పద్ధతులను మెరుగుపరచడంపై దృష్టి పెడతారు.!!కరాటే బెల్ట్ క్రమంలో, బ్లూ బెల్ట్ సాధారణంగా తెలుపు, పసుపు, ఆరెంజ్ బెల్టుల తర్వాత వస్తుంది, ఆ తర్వాత గ్రీన్ బెల్ట్ వస్తుంది.బ్లూ బెల్ట్ యొక్క అర్థం:నైపుణ్యం: బ్లూ బెల్ట్ ఉన్న విద్యార్థి, ప్రాథమిక కరాటే పద్ధతులలో కొంత నైపుణ్యాన్ని సాధించి, ఉంటారు.!!అభివృద్ధి ఇది విద్యార్థి యొక్క కరాటే జ్ఞానం పెరుగుతోందని, అతను కరాటేలోని లోతుల్లోకి వెళ్తున్నాడని సూచిస్తుంది.శక్తి వేగం,బ్లూ బెల్ట్ దశలో,విద్యార్థులు నేర్చుకున్న పద్ధతులను మరింత వేగంగా శక్తివంతంగా ఉపయోగించడంపై దృష్టి సారిస్తారు.అన్నారు

## చెస్ ఆడిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

సెప్టెంబర్13 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)

61వ డివిజన్ ప్రశాంత్ నగర్‌లో శనివారం నాడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని.రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు,కె.ఆర్. నాగరాజు,చెస్ బోర్డు ముందు కూర్చొని ప్రత్యక్షంగా చెస్ ఆడుతూ, స్థానికులను ఆశ్చర్యపరిచారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన ప్రశాంత్ నగర్ చెస్ క్లబ్ ను ఎమ్మెల్యే లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. యువతలో ప్రాచీన మేధస్సు క్రీడ అయిన చెస్ పట్ల ఆసక్తి పెంచేందుకు,వారిలో వ్యూహాత్మక ఆలోచనా శక్తిని అభివృద్ధి చేసేందుకు ఈ క్లబ్ గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెస్ అనేది ఒక మేధో క్రీడ.దీనివల్ల మనం నిర్ణయాలను ఎలా తీసుకోవాలో, ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలో నేర్చుకోవచ్చు అని అన్నారు. అలాగే నాగరాజు మాట్లాడుతూ,యువత చెస్ వంటి ఆటలవైపు మొగ్గు చూపితే వారి భవిష్యత్తు దృఢంగా నిర్మాణమవుతుంది అని అభిప్రాయపడ్డారు



# తొర్రూరు వార్త

## డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లకు చివరి అవకాశం

తొర్రూరు సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు శనివారం ఆయన మాట్లాడుతూ, ఈనెల 15,16 తేదీలలో విద్యార్థులు తమ ధ్రువీకరణ ఒరిజినల్, జిరాక్స్ ప్రతులతో కళాశాలలో సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లకు స్థానిక, స్థానికేతర విద్యార్థులు అర్హులని తెలిపారు పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని అన్నారు.

## పాఠశాలల్లోని రోజువారి కూలీలను పర్మినెంట్ చేయాలి

మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త)

సెప్టెంబర్ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల లో పనిచేస్తున్న రోజువారి కూలీలను పర్మినెంట్ చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.



శనివారం మహబూబాద్ పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు రెండో రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేణు వెంటనే ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రోజువారి కూలీలను పాత పద్ధతిలోనే పర్మినెంట్ చేయాలని కోరారు మద్దతుగా సిఐటియు నాయకులు కుర్ర మహేష్ మాట్లాడుతూ 20012 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వారికి పర్మినెంట్ చేయాలని అదే విధంగా కొత్త మేన వల్ల పెరిగిన భారానికి సంఖ్యను పెంచాలని కోరారు దీక్షలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

సెప్టెంబరు 13, (ప్రభాతవార్తా, హన్మకొండ టౌన్ :

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. శనివారం హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని రంగురంగుల బ్రోచర్లలో వీడియోలో చూపెట్టారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు. ప్రతిపక్షాలు వాళ్ల రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని, కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ల కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్న ప్రజలు నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు.





## యాత్ర దానం అనే వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిన టీజీఎస్ఆర్టిసి

సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో యాత్ర దానం అనే కార్యక్రమానికి ఆర్టీసీ యం.డి శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర దానం మానవ సంబంధాల వారిది, ఇందులో భాగంగా సమాజంలో పలురకాల ఔత్సాహికులు, రకరకాల దానాలు చేస్తూ, ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా అనాథలకు నిరస్రాయులైన వృద్ధులకు, దివ్యాంగులకు, పాఠశాల విద్యార్థులకు , సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులు గురుకులాలలో చదువుకునే పేద విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలు పర్యాటక ప్రాంతాలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు సందర్శించడానికి వివిధ ప్యాకేజీలలో టి జి ఎస్ ఆర్టిసి అందిస్తుందని వరంగల్ టు డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాకేజీ ఆధారంగా ప్రజా ప్రతినిధులు, ఎన్నారైలు, కార్పొరేట్ సంస్థలు, లైన్స్‌క్లబ్ ఆర్య వైశ్య సంఘాలు ఇతర స్వచ్ఛంద సంస్థలు, ఎవ్వరైనా ఈ యాత్ర దానం చేయవచ్చు. సామాజిక సేవలో భాగంగా వ్యక్తుల పుట్టిన రోజు వివాహ శుభకార్యములకు దాతలు విరాళాలు అందజేస్తే ఆ నిధులతో ఆర్టీసి యాత్ర దానం కార్యక్రమం అందజేస్తున్నాదని వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు ఈ క్రింది నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించగలరని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. 9959226048. 9063413078.



## శివాలయంలో బొడ్డెమ్మ వేడుక

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలో బొడ్డెమ్మ వేడుకల సందడి రెండోరోజు శనివారం కూడా కొనసాగింది. స్థానిక సనాతన శివాలయంలో పీట బొడ్డెమ్మను తీరొక్క



పూలతో అలంకరించి, పసుపు గౌరమ్మను ప్రతిష్టించి పూజలు జరిపారు. అనంతరం బొడ్డెమ్మ చుట్టు ప్రదక్షిణ చేస్తూ పాటలు పాడారు. కోలాటాలు వేసారు. అదేవిధంగా లక్ష్మీనారయణస్వామి ఆలయంలో, భగత్‌సింగ్ వీధిలో, సింధూర్‌మార్గ్‌లో బాలికలు, అవివాహిత యువతులు, ముత్తయిదువలు బొడ్డెమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేసారు. రెండవరోజు వేడుకలో భాగంగా సింధూర్‌మార్గ్‌లో పవిత్రాదేవిగా అమ్మవారిని పూజించి రొట్టెలు నైవేద్యంగా సమర్పించినట్లు పురోహితుడు నరేష్‌శాస్త్రి తెలిపారు.

## కొనసాగుతున్న హాస్టల్ వర్కర్ల సమ్మె

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమోన్నత పాఠశాలల్లో పని చేస్తున్న కాంటింజెంట్, డైలీవేజ్ వర్కర్లు తమ డిమాండ్ల పరిష్కారం కోసం




కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి రెండోరోజుకు చేరింది. మండలంలోని మట్టెవాడ, సీతానాగారం, గూడూరు బాలికలు, గూడూరు బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలకు చెందిన వర్కర్లు దాదాపు 25 మంది వారి వారి విద్యా సంస్థల ప్రధాన గేట్ల ముందు బైఠాయించి తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. కాంటింజెంట్, డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేస్తూ టైంస్కేల్ వర్తింపజేయాలని, అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, మరణించిన వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తికాలం పని చేస్తున్న వర్కర్లందరికీ పూర్తి వేతనాలు చెల్లించాలన్న డిమాండ్లతో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల డైలీవేజ్, కాంటింజెంట్ వర్కర్స్ యూనియన్స్ జెఏసి ఆధ్వర్యంలో ఈ నిరవధిక సమ్మె చేపట్టారు.

## ఉపాధ్యాయులకు గ్రామస్తుల సన్మానం

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న, రేగ వెంకన్నలను శనివారం ఆ గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీరు మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు గ్రామానికి చెందిన స్కూల్ అసిస్టెంట్, ఒలంపిక్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రేగ పాపారావు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరు ఉపాధ్యాయులను పూలదండలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర బిజ్జ పొట్టయ్య, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, బిజ్జ నర్సయ్య, ఆగబోయిన సమ్మయ్య, రేగ శ్రీనివాస్, రేగ సురేందర్, ఎం వెంకన్న, ఎటిఏ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్, రేగ రమేష్, మద్దెల రమేష్, యూత్ ప్రతినిధులు కె రాజేష్, ఎన్ అనిల్, నరేష్, అనసూర్య, ఆయని తదితరులు పాల్గొన్నారు.



## డైలీవైజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

*కొత్తగూడ, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త*

మండలంలో గిరిజన ఆశ్రమ హాస్టల్లో డైలీవైజ్ వర్కర్స్ గా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని ఐ ఎఫ్ టి యు పాకాల




కొత్తగూడ ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఐలబోయిన నరేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఏ టి డి ఓ కార్యాలయం ముందు డైలీ వైజ్ వర్కర్స్ నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం వారు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ నాయకులు భూక్య శంకర్, వీరన్న, శ్రీను,యాకయ్య పాల్గొన్నారు.

## గూడూరు మండల గ్రామ పరిపాలనాధికారులు వీరే

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

గూడూరు మండలానికి 15 మంది గ్రామపరిపాలనాధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ రద్దు కాగా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత గ్రామ పరిపాలనాధికారుల వ్యవస్థను అమలులోకి తెచ్చే చర్యలకు తెరలేపిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా జిపిఓల నియామకాల ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో గూడూరు మండలానికి కూడా కొత్తగా 15 మంది జిపిఓలను నియమించారు. మండలంలోని 28 రెవెన్యూ గ్రామాలను 15 క్లస్టర్లుగా చేసి 15 మంది జిపిఓలను నియమించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పొనగోడు క్లస్టర్‌కు చెన్న నాగరాజు, భూపతిపేట క్లస్టర్‌కు ( భూపతిపేట, వెంగంపేట, కేశవపట్నం) తేలూరి భరత్, గుండెంగ క్లస్టర్‌కు పూజరి సందీప్, మదనాపురం క్లస్టర్‌కు తోట వేణుకుమార్, అయోధ్యాపురం క్లస్టర్‌కు (అయోధ్యాపురం, గాజులగట్టు) జిల్లా రమ, బొల్లెపెల్లి క్లస్టర్‌కు (బొల్లెపెల్లి, రాజనపల్లి) దొంగల సరిత, మట్టెవాడ క్లస్టర్‌కు (మట్టెవాడ, కొంగరగిద్ద, నేలవంచ, వీరంపేట, తిమ్మాపురం) తోట వెంకటయ్య, మచ్చర్ల క్లస్టర్‌కు (మచ్చర్ల, ఊట్ల) షేక్ బిస్మిల్లాబీ, సీతానాగారం క్లస్టర్‌కు (సీతానాగారం, చిన్నఎల్లాపురం, ఆదివారంపేట) చెన్నూరి రవి, తీగలవేణి క్లస్టర్‌కు (తీగలవేణి, నాయకపల్లి) తాటి వీరన్న, బొద్దుగొండ క్లస్టర్‌కు (బొద్దుగొండ, కొల్లాపురం) యేదుల నరేందర్‌కుమార్, దామరవంచ క్లస్టర్‌కు యేదుల వెంకన్న, అప్పరాజుపల్లికి కాయం రాంబాబు, గోవిందాపురంకు బాదం రాము, గూడూరుకు షేక్ అబ్బాస్‌లు గ్రామ పరిపాలనాధికారులుగా నియామకమయ్యారు. కాగా వీరందరు శుక్ర, శనివారాల్లో విధుల్లో చేరినట్లు తహసిల్దార్ నాగభవాని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు స్నేహితుల సాయం

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు మృతుల స్నేహితులు (క్లాస్‌మేట్స్) ఆర్థికసాయమందించారు. చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎస్‌కె యాకుబ్‌పాషా (లడ్డు పాషా), చొప్పరి రమేష్‌లు అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు. కాగా గూడూరు హైస్కూల్‌లో 1991-92 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు శనివారం వారి కటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష ఆర్థికసాయమందించారు. మృతి చెందిన స్నేహితుల ఆత్మశాంతి కొరకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, నాగమల్లేశ్వర్‌రావు, నేరెళ్ల వేమన, కోరె పాపయ్య, నూకల ఉపేందర్, బత్తుల లక్ష్మణ్, మండల శ్రీనివాస్, చెల్పూరి శ్రీశైలం, సిహెచ్ లక్ష్మణ్, ఈసం రమేష్, చుంచ బాలయ్య, ఎస్ వీరస్వామి, పొడిశెట్టి సురేష్, విజయ్‌కుమార్, దాసు, లక్ష్మీనారాయణ, సత్యం, యాకుబలి, రమేష్, రెడ్యా పాల్గొన్నారు.






## ఆదివాసీ హక్కులకు రక్షణ కావాలి

*కొత్తగూడ, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త*

ఆదివాసీ హక్కులకు నిరంతరం రక్షణ కావాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, ఆదివాసీ ఉద్యోగుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న కొమురం బీమ్ విగ్రహం వద్ద పూలమల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మానవ హక్కుల కౌన్సిల్ ఆదివాసీల హక్కుల రక్షణకై ఒక తీర్మాణం జరగాలని



సూచించిందని, అప్పుడు మానవ హక్కుల కౌన్సిల్ యుఎన్ ఓ లు కలిసి ఆదివాసీల హక్కుల రక్షణకు తీర్మానించాయని, దీని ప్రకారం జనరల్ అసెంబ్లీ 2007 సదస్సు లో ప్రతి యేట సెప్టెంబర్ 13న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ హక్కుల దినంగ జరుపుకోవాలని ప్రకటించిందన్నారు. ఐక్య రాజ్య సమితి ఆగస్టు 9ని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రకటించినప్పుడే దీనిని కూడా ప్రకటించడం జరిగిందన్నారు. ఇది ఆదివాసీ ప్రజల వ్యక్తిగత, సామూహిక హక్కులను, సంస్కృతి సాంప్రదాయలు, భూములను, బాషలను రక్షి ంచడానికి రూపొందించబడ్నిదన్నారు. ఏజెన్సీ లో ఉన్న ఆదివాసీ చట్టాలు 1/59, 1/70, ఎల్ టి ఆర్, పేసా చట్టం, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టాలకు రక్షణ కావాలని ఆదివాసీలు స్వేచ్ఛగా జీవించాలని అన్నారు. కార్యక్రమం లో తుడుం దెబ్బ నాయకులు సువర్ణ పాక వెంకట రత్నం, కుంజ నర్సింహా రావు, ఈసం నాగేశ్వర్ రావు, మోకాళ్ళ శివ, కల్తీ నరేష్, ఆదివాసీ సేన పూనేం సందీప్, మల్లెల సారయ్య, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు చుంచ రామ కృష్ణ, గుమ్మడి లక్షీ ్మ నారాయణ, చుంచ సారయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యాయత్నం

*కొత్తగూడ, సెప్టెంబర్ 13, ప్రభాత వా*

కొత్తగూడ కు చెందిన మల్లెల నర్సయ్య అనే రైతు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది.



గ్రామస్తులు తెలిపిన ప్రకారం మల్లెల నర్సయ్య తనకున్న పది ఎకరాలతో పాటు మరో ఐదెక రాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తు న్నాడు. సరైన సమ యానికి యూరియా వెయ్యాలని యూరియా కోసం ప్రయత్నించిన దొరకకపోవడంతో పంట ఎర్రబ డుతుందని, పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని మనస్థాపనతో పొలంలోనే గడ్డి మందు తాగి ఇంటికి వచ్చి వారి కుటుంబ సభ్యులకు పురుగుల మందు తాగానని చెప్పడంతో అంబులెన్స్ లో కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైతు ఆరోగ్య పరిస్థితి తెలియాల్సి ఉంది.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికోసమే దిక్సూచి

**- ప్రాథమికస్థాయి నుంచి ఇంటర్‌వరకు అమలు**

**- ప్రతీరోజు దిక్సూచి పిరియడ్**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్య అంటే కేవలం పాఠ్యాంశాల బోధన ఒక్కటే కాదని మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్‌కి అవసరమయ్యే వివిధ అంశాల్లో పాఠశాలస్థాయి నుండే అవగాహన కల్పిస్తేనే అది సమగ్రమైన విద్య అవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు దిక్సూచి అనే కార్యాచరణ ను రూపొందించి విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యాత అంశాల్లో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారన్నారు.ప్రాథమికస్థాయి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు, ప్రతీరోజు ఒక్కో టాపిక్‌పైన అరగంటసేపు ఈదిక్సూచి పిరియడ్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నరన్నారు. ఈసందర్భంగా దిక్సూచిలో పొందుపరిచిన అంశాలను కలెక్టర్ వివరించారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడే నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పరిచయం చేస్తేనే అది నిజమైన విద్యఅవుతుందని అందుకే దిక్సూచి" కార్యక్రమాన్ని రూపొందించి...దీని ద్వారా విద్యార్థుల కెరీర్ కి అవసరమైన అనేక రంగాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.




విద్యా జ్ఞాననైపుణ్యాలులో భాగంగా చదవడం, రాయడం, కమ్యూనికేషన్, అంకెల అవగాహన, తార్కిక ఆలోచన, మాట్లాడే ఇంగ్లీష్, సాధారణ జ్ఞానం, శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాలు, సృజనాత్మక ఆవిష్కరణలు ఉంటాయని, అదేవిధంగా వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలలో(పీడీఎస్) స్వీయ అవగాహన, క్రమశిక్షణ, బాధ్యత, భావోద్వేగ నియంత్రణ, సమయపాలన, లక్ష్య నిర్ధారణ, ప్రేరణ, సరైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌర/ నైతిక నైపుణ్యాలలో నిజాయితీ, నైతికవిలువలు, వైవిధ్యంగౌరవించడం, పర్యావరణ పరిరక్షణ, సమాజసేవ, మానవహక్కునకల అవగాహన, డిజిటల్ భద్రత గురించి, సామాజిక నైపుణ్యాలలో సరైన కమ్యూనికేషన్, శ్రద్ధగా వినడం, జట్టుకృషి, నాయకత్వం, ప్రజాప్రసంగం, సహకారం ఉంటుందన్నారు. కెరీర్ /వృత్తి నైపుణ్యాలలో సమస్యల పరిష్కారం, ప్రాజెక్టు నిర్వాహణ, వ్యాపార చైతన్యం, డబ్బు వినియోగం, పొదుపుపై వివరించడం జరుగుతుందన్నారు.

శారీరక ఆరోగ్యనైపుణ్యాలలో భాగంగా వ్యాయామం, క్రీడలు, ఆరోగ్యసంరక్షణ, సరైన ఆహారం, పరిశుభ్రత, యోగా, ధ్యానం, ప్రథమచికిత్స గురించి, సృజనాత్మకత/ఆవిష్కరణలలో భాగంగా కళలు, సంగీతం, నాటకం, కథచెప్పడం, సృజనాత్మక రచన, కొత్త ఆలోచనలు, మీడియా / కంటెంట్ సృష్టి గురించి వివరించడం జరుగుతుందన్నారు. సాంకేతి/ ఆధునిక నైపుణ్యాలలో భాగంగా కంప్యూటర్ కోడింగ్, డేటా విశ్లేషణ, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, మొదలగు అంశాలపైన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెళకువలు నేర్పిస్తున్నారన్నారు. దిక్సూ వికోసం ప్రత్యేకంగా ఆన్లైన్ వేదికను కూడా రూపొందించామని, దాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు 8 అంశాలపైన వివరణాత్మక పరిజ్ఞానాన్ని( వీడియో, ఆడియో, పిడిఎఫ్ )పెంపొందించుకోవచ్చున్నారు.




## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులల్లేకుండా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీలో ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి రైతు వేదికలు, ప్రాథమిక సహకార సొసైటీలు తదితర కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో కచ్చితంగా ఉండాలన్నారు. రైతులకు స్టాక్ వివరాలను తెలియజేసి వారిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి యూరియా పంపిణీ చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగు సౌకర్యాలు కల్పించాలన్నారు. యూరియా పంపిణీ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియాలోన యూరియా దొరుకదేమోనని కొన్నిచోట్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని వాటిని రైతులు నమ్మకూడదని, మడలస్థాయిలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే 18మండలాల్లో వ్యవసాయ, సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు రావాల్సిన యూరియా కోటతో పాటు అదనపు యూరియా కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి నిత్యం క్షేంద్రాలను తనిఖీ చేస్తూ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం యూరియా పంపిణీ విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, ఏడిఏ శ్రీనివాసరావు, విజయ్‌చంద్ర, శ్రీనివాస్, తహశీల్దార్లు, ఎంపిడీవోలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన చెంచులందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



అర్హులైన చెంచులందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గోరి కొత్తపల్లి మండలంలోని చెంచుపల్లి లో చెంచుపల్లి నుండి జగ్గయ్యపేట బీటీ రోడ్డు వరకు ..1.43 లక్షలతో ఐటీడీఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మించేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం చెంచులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ ఏ పని చేయలేదని, ఏ రోడ్డు నిర్మించలేదని అన్నారు. పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇల్లు నిర్మించలేదని ఆరోపించారు. చెంచులకు 28 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. 16 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేసి ఇచ్చామని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజీ కిష్టయ్య, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, కోటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, నాయకులు పుల్లూరి బాబురావు, పున్నం రవి, ముదతనపల్లి శంకరయ్య, గంగుల రమణారెడ్డి, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, పొన్నగంటి బ్రహ్మం, ఏనుగు రవీందర్ రెడ్డి, వావిలాల రమేష్, మొట్ట కిరణ్ పటేల్, నిమ్మల విజేందర్, సుధన బోయిన ఓం ప్రకాష్, బొజ్జం రవి, కొడగాని తిరుపతి, నాంద్రె రాంబాబు, చల్లగురువుల సుదర్శన్, తోకల సురేందర్ రెడ్డి, కనకం రమేష్, కోయిల క్రాంతి, ముద్దమల రవి, అల్లం శ్రీను, అల్లే దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### భూ సెటిల్మెంట్ చేస్తామంటూ డబ్బులు తీసుకున్న

# ఆ యువ నాయకుడు ఎవరు..!?

**-ఆ ఇద్దరు అధికారులు మేం చెప్తే వింటారంటూ ప్రచారం..?**

**-సోషల్ మీడియాలో ఫోటోలతో హంగామా..**

**-అతని వెనుక మండల బాధ్యత కలిగిన యువ నాయకుడు..!?**

**-సమస్య పరిష్కారం కాకపోవడంతో లబోదిబోమంటున్న బాధితులు**

రేగొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

భూ సమస్యను పరిష్కరిస్తాం, మా ఎమ్మెల్యే అండదండలు మాకు ఉన్నాయి..ఎమ్మెల్యేతో ఆ అధికారులకు చెప్పిస్తాం, ఆ ఇద్దరు అధికారులు మేం చెప్తే వింటారంటూ ఉమ్మడి రేగొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాధితులను దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ యువ నాయకుడు అక్షరాల 35 వేల రూపాయలను తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి రేగొండ మండలంలోని ప్రస్తుతం గోరుకొత్తపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ముగ్గురు అన్నదమ్ముల భూ సమస్య గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉంది. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కావడం లేదు. ముగ్గురిలో ఇద్దరు అన్నదమ్ములు ఇతర పట్టణాలలో నివాసం ఉంటున్నారు. కాగా ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేసే ఈ ముగ్గురిలో ఒకరైన పోలీస్ స్టేషన్‌కు వస్తూ పోతూ ఉంటే మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే యువ నాయకుడు గమనించి అతన్ని మభ్య పెట్టాడని సమాచారం. నాకు మా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అత్యంత సన్నిహితుడని, నేను ఎమ్మెల్యే గారి తాలూకా అని చెప్పుకొని నీ సమస్యను పరిష్కరిస్తానని అతని దగ్గర అక్షరాల రూ.35వేల తీసుకున్నట్లు సమాచారం. నీ భూమికి హద్దులు నిర్ణయించే బాధ్యత నాదని అతనికి హామీ ఇచ్చినట్లు తెలిసింది. మండలంలోని రెవెన్యూ అధికారులు గానీ, పోలీస్ అధికారులు గానీ నేను చెప్తే వింటారంటూ ఆ యువ నాయకుడు, అతని వెంట ఉన్న మరో మండల నాయకుడు అని చెప్పుకునే యువ నాయకుడు ఇద్దరు కలిసి వారిని మభ్య పెట్టినట్లు తెలిసింది. ఇవాళ మాట్లాడతాం, రేపు మాట్లాడతామని రెండు నెలలు వాళ్లని తిప్పుకున్నట్లు సమాచారం. సోషల్ మీడియాలో పెట్టే ఫోటోలు చూపించి వీళ్లంతా నాకు అండదండగా ఉంటారని, మాకు అండగా ఉండే నాయకుల అందరితో చెప్పించి నీ సమస్యను పరిష్కరించే బాధ్యత మాదని ఆ బాధితునికి తెలిపినట్లు తెలిసింది. కొన్ని రోజుల నుండి తిరిగినా పని కాకపోవడంతో వాళ్ల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయిన ఆ బాధితులు తమ డబ్బులు తమకి ఇవ్వాలని, లేకపోతే ఎమ్మెల్యేకు చెప్తామని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపినట్లు తెలిసింది. ఎవరికైనా చెప్తే మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తారని బాధితులనే ఆ యువ నాయకుడు అని చెప్పుకునే యువకుడు బెదిరించినట్టు తెలిసింది. దీంతో ఆ బాధితుడు గాంధీనగర్ గ్రామంలో చెప్పుకోవడంతో గ్రామంలోని పెద్దమనుషులు కొంతమంది ఆ యువకుడుని నిలదీయడంతో డబ్బులు ఖర్చయ్యాయని, ఎలాగైనా మీ డబ్బులను ఇస్తానని హామీ ఇచ్చినట్టు తెలిసింది. డబ్బులు ఇవ్వాలని బాధితులు వెంటపడడంతో చివరికి 20 వేల రూపాయలు మాత్రమే ఇస్తానని నా దగ్గర లేవని తెలిపినట్టు తెలిసింది. వారం రోజుల క్రితం బాధితులకు పదివేల రూపాయలను ఆ యువకుడు ముట్ట చెప్పినట్లు సమాచారం. ఇంకో పదివేల రూపాయలను ఇవాళ ఇస్తా, రేపు ఇస్తానని మభ్యపెడుతున్నట్లు తెలిసింది. యువ నాయకుడు వెంట మరో యువకుడు ఉన్నట్లు సమాచారం. వీరిద్దరి ఫోన్లో మాట్లాడిన రికార్డులు బాధితులు దగ్గర ఉన్నాయని సమాచారం. ఈ బాధితుల దగ్గరే కాకుండా ఆ యువకులు ఇంకా ఎంతమంది దగ్గర ఇలాంటి దందా చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియాలో పేరున్న నాయకుల ఫోటోలు, ఎమ్మెల్యే ఫోటోలు, అధికారులతో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ మేము పంచాయతీలు చేస్తామని, సెటిల్మెంట్లు చేస్తామని చెప్పేవారిని నమ్మవద్దని మండల ప్రజలు ఒకరికొకరు చర్చించుకుంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి నాయకులు వీరిని దూరం పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.